**మంచిమాట**
తన ధన నష్టాన్ని,
తన మానసిక దురవస్థను,
తన ఇంట్లోని కలహాల్ని,
తనకు జరిగిన మోసాన్ని,
తాను పొందిన
అవమానాన్ని... నలుగురికీ
తెలియనివ్వకపోవడం
వివేకి లక్షణం.

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 95 బుధవారం, డిసెంబర్ 31, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## ప్రణాళికాబద్ధంగా
# నగరాభివృద్ధి

- చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్
- చెత్త ఏరివేతకు వారినికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్
- ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి
- జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి
- జోనల్ కమిషనర్లకు సిఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



**హైదరాబాద్,డిసెంబర్ 30:** ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొం దించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మిగతా2లో...




## గ్రూప్-2 అభ్యర్థులకు
# బిగ్ రిలీఫ్
### - రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ఏపీ హైకోర్టు

**అమరావతి,డిసెంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2 మిగతా2లో...

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం
ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా




**కోల్‌కతా,డిసెంబర్ 30:** భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల మిగతా2లో...


2లో

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి
### - అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ

## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు
# వస్తారా?

- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా..?
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ
- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ

**హైదరాబాద్,డిసెంబర్ 30:** కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం మిగతా2లో...




2లో

## తిరుమలలో వైకుంఠ
# ఏకాదశి సందడి

అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
భారీగా తరలివచ్చిన ప్రముఖులు
సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

## యూరియా సరఫరా
# కొనసాగుతోంది

- రైతులు ఆందోళన చెందవద్దు
- 47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు
- కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా



**హైదరాబాద్,డిసెంబర్ 30:** జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియోకాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేపట్టారు. అదేవిధంగా మంత్రి సూచన మేరకు జెడి,ఎడిఎలను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన వ్యవసాయశాఖ డైరెక్టర్, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. రబీ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...

## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల
# నియామకం

డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా మిగతా2లో...

## తెలంగాణలో అదుపులో
# శాంతిభద్రతలు

క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్ 30 :** తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇయర్ ఎండింగ్ నేపథ్యంలో ఇవాళ (మంగళవారం) ప్రెస్ మీట్ నిర్వహించారు. 2025 ఏడాదికిగానూ పోలీసుల పనితీరుపై నివేదికను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని చెప్పారు. పోలీసులు ఎంతో సేవాభా వంతో పని చేస్తున్నారని, ప్రాణాలకు తెగించి శాంతి భద్రతలను రక్షిస్తున్నారని అన్నారు. 2025లో తెలంగాణలో 782 హత్యలు జరిగాయని, క్రైమ్ రేట్ 2.33 శాతం తగ్గిందని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. మిగతా2లో...




## జలదోపిడీ జరుగుతున్న
# చలనం రాదా..?

బనకచర్లపై ఫైల్లు కదులుతుంటే ఏం చేస్తున్నారు
బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్ 30:** ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

**తిరుమల,డిసెంబర్ 30:** తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేశ్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.



# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎలాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# యూరియా సరఫరా కొనసాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్రానికి 5.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికే 5.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు పేర్కొన్నారు. కేటాయించిన పరిమాణం కంటే 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగిందని తెలిపారు. రబీ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు 3.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అంటే 47.68 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన మేరకు యూరియా సమయానుకూలంగా రాష్ట్రానికి చేరుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని, భయాందోళనకు గురయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన మేరకే రైతులు వినియోగించుకోవాలి అని మంత్రి కోరారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా యూరియా నిల్వల వివరాలను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను క్రమబద్ధంగా నిర్వహిస్తోందని, రబీ సీజన్ మొత్తం యూరియా కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, రైతులకు అవసరం ఉన్నంత మేరకు యూరియా సరఫరా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్‌ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎలోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎలోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్–2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్రం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

# బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

**కోల్‌కతా,డిసెంబర్ 30** :బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు, వరదల సమయంలో పోలీసులు సహాయక బృందాలతో సమన్వయంగా పని చేశారని చెప్పారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు.జాతీయ, అంతర్జాతీయ సభలను అడ్డంకులు లేకుండా జరుపుకున్నామని టీజీ పోలీస్ బాస్ చెప్పారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ పర్యటన కూడా విజయవంతమైందని అన్నారు. తెలంగాణ స్టేట్ పోలీసింగ్‌లో టాప్ ప్లేస్‌లో ఉందని తెలిపారు. తెలంగాణ టూరిస్ట్ పోలీస్ విభాగం పెట్టామని, అందులో 80 మంది సిబ్బంది ఉన్నారని చెప్పారు.ఫీడ్ బ్యాక్ కోసం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ పెట్టినట్లు డీజీపీ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతోపాటు ఐబొమ్మ రవి కేసుపైనా ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణలో ఉందని, ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. ఐబొమ్మ రవి కేసులో ఏం చేయాలో తమకు తెలుసని అన్నారు.2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 5.6 శాతం పెరిగిందని అన్నారు. అత్యాచారం కేసులు కూడా 2024తో పోల్చితే 2,945 నుంచి 2,549కి తగ్గాయని చెప్పారు. దోపిడీ కేసులు 703 నుంచి 512కు తగ్గాయన్నారు. అల్లర్ల కేసులు 324 నుంచి 186కు తగ్గాయని చెప్పారు. కిడ్నాప్ కేసులు 1525 నుంచి 1145కు తగ్గాయని చెప్పారు.

# జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా..?

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి – బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.

# జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం


## - మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు

## - అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు

**హైదరాబాద్,డిసెంబర్ 30:**అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

# భద్రాద్రిలో వైకుంఠ ద్వార దర్శన మహోత్సవం

**– ఉత్తర ద్వార దర్శనంతో తరించిన భక్తజనం వైకుంఠ రామునిగా అనుగ్రహించిన భద్రాద్రి రామయ్య**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవోపేతంగా, భక్తుల హృదయాలను ఉప్పొంగించేలా ఘనంగా నిర్వహించబడ్డాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వైకుంఠ రాముడిగా అలంకరించబడిన స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పరవశించి, శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే జయజయధ్వానాలతో భద్రాద్రి క్షేత్రం మారుమోగింది. ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్లతో పాటు సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సెక్టార్లలో భక్తులు శాంతియుతంగా వేడుకలను తిలకించారు. వేదపండితులు, స్థానాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించగా, అర్చకులు 108 ఒత్తులతో మహా హారతి నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారు గరుడ వాహనరూపుడిగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు విశేష ఆరాధనలు, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేద పఠనం, గరుడ ప్రబంధాలు, ఇతిహాస పఠనం, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతక పఠనం నిర్వహించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతిని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. భక్తరామదాసు కాలం నుంచీ కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవిరాట్టులకు స్నపన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాళ్ అమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలతో వేడుకలు మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ వేడుకకు భద్రాచలం, శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- జనవరి 18న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలు
- ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి
- 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**చర్చ భద్రాద్రి కొత్తగూడెం :** సిపిఐ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన సిపిఐ పట్టణ విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఈ చారిత్రక ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొనాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు భావజాలం మరింత అవసరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉత్సావాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచార జత కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, పట్టణ నాయకులు నేరెళ్ల రమేష్, గౌనె మణి, విజయలక్ష్మి, వంగ వెంకట్, గద్దం రాజయ్య, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గోపి కృష్ణ, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, గుత్తుల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నంద తండాలో ప్రభుత్వ భూమి కబ్జా

- అధికారి విధులలో లేనప్పుడే ఆక్రమణలు జరుగుతున్నాయి
- అధికారులే సహకరిస్తున్నారన్న ఆరోపణలు
- నోటీసులు జారీ చేసి నెలలు గడుస్తున్న వివరణ తీసుకోకపోవడం అనుమానాలకి తెరలేపుతుంది
- పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు చెప్పిన ఆగని ఆక్రమణ
- స్పందించని అధికారి
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం






**చర్చ, నంద తండా :** చుంచుపల్లి మండలం నంద తండా గ్రామంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు అక్రమ కబ్జాలకు గురవుతున్న ఘటనలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ప్రభుత్వ భూములనే కొందరు వ్యక్తులు తమ స్వంత ఆస్తులుగా చూపించుకుంటూ, ఇరువర్గాలు నాది అంటే నాది అంటూ పరస్పరం వాగ్వాదాలకు దిగడం గ్రామంలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తోంది. ప్రభుత్వానికి చెందాల్సిన భూములపై స్పష్టమైన సర్వే, హద్దుల నిర్ధారణ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న కొందరు అక్రమార్కులు, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ భూములను స్వంత ఆస్తులుగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. భూమి ఎవరిదన్న విషయంపై తరచూ గొడవలు జరుగుతుండటంతో గ్రామంలో శాంతిభద్రతలకు కూడా ముప్పు ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నంద తండా గ్రామపంచాయతీ ఎదుర్కొంటున్న సమస్య మరింత దయనీయంగా మారింది. గ్రామపంచాయతీకి సొంత కార్యాలయ భవనం నిర్మించుకునేందుకు ఇప్పటికీ సరైన స్థలం లేకపోవడంతో ప్రజాప్రతినిధులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ భూములు గ్రామంలో ఉన్నప్పటికీ అవన్నీ కబ్జాలో ఉండటంతో పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ హాల్, ఇతర ప్రజా అవసరాలకు ఉపయోగపడే భవనాల నిర్మాణం ముందుకు సాగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్రమ కబ్జాలు జరుగుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, సంబంధిత రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నిర్వహించకుండా, హద్దులు నిర్ణయించకుండా కాలయాపన చేయడం వల్లే సమస్య మరింత తీవ్రతరమవుతోందని గ్రామ ప్రజలు అంటున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి అక్రమార్కులకు బలమవుతోందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, తక్షణమే ప్రత్యేక సర్వే నిర్వహించి అక్రమ కబ్జాలను తొలగించాలని నంద తండా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను విముక్తం చేసి, వాటిని ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా పంచాయతీ కార్యాలయం, అభివృద్ధి పనులకు వినియోగించాలని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి, ప్రభుత్వ భూముల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఉద్యమాలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

### నోటీసులు జారీ చేయడం ఎందుకు

ఆక్రమించింది ప్రభుత్వ స్థలమే అని తెలిసినప్పటికీ ఆక్రమణదారునికి నోటీసులు జారీ చేయడం ఎందుకు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాలయాపన చేసి ఆక్రమణదారుడికి సహకరించడం లో అధికారి ఆంతర్యం ఏమిటి అధికారి విధులలో లేనప్పుడే ఎందుకు ఆక్రమణలు జరుగుతున్నాయి అనే పలు అనుమానాలు స్థానికుల్లో నెలకొన్నది. పల్లె దవాఖానా ను విస్తరించి కమ్యూనిటీ హాస్పిటల్ గా చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాల్సింది పోయి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న అధికారిని తొలగించడమే మంచిదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత



**చర్చ: వైరా :** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి నాడు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా గోశాలకు గోశాల గోవులకు గో గ్రాసం వరిగడ్డిని, 30వేల రూపాయలతో దాతలు చింత నిప్పు వెంకటయ్య గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు కొణతాలపల్లి సుబ్బారావు సుజిత్ మంగళవారం అందించారు.

ఈ సందర్భంగా వేద పండితులు ముక్కోటి ఏకాదశి నాడు వేదమంత్రోచ్చారణతో ఆశీర్వదిం చారుఈ కార్యక్రమంలో కన్యధారి శ్రీనివాసరావు కన్యదారి హనుమాయమ్మ దంపతులు వేద పండితులు దుబ్బాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులు పాల్గొన్నారు

# దహన సంస్కారానికి పెద్ద దిక్కుగా హెల్పింగ్ హ్యాండ్స్



**చర్చ, కమాన్‌పూర్:** కమాన్ పూర్ మండలంలోనిగుండారం గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకుడు వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు ఆర్థిక స్థోమత లేకపోవడంతోఈ విషయం తెలుసుకున్న కమాన్ పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ స్పందించి మానవత్వాన్ని చాటారు. దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ. 20,000 నగదు తొ పాటు నిత్యావసర సరుకులు అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇకపై కూడా కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీసగోని శ్రీనివాస్, గరిగంటి విష్ణు, మచ్చ గణేష్, వడ్లకొండ అభిరామ్, వడ్లకొండ శంకర్‌తో పాటు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రత మన అందరి బాధ్యత

- ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు లో సిఐ ఇంద్రసేనా రెడ్డి



**చర్చ, గోదావరిఖని:** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఆటో డ్రైవర్స్‌కు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలు, వాహన ధ్రువపత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ ల ప్రాముఖ్యత వివరించారు. ఈ మేరకు సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్స్ సహకారం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ వారికీ అందించాలని, కొంతమంది ఆటో డ్రైవర్స్ ప్రవర్తన, చేసే పనుల వలన అందరికి చెడ్డ పేరు వస్తుందని అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలపాలన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో ల ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పేపర్స్ కలిగి ఉండాలన్నారు, ప్రతి డ్రైవర్ కి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలంటే తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లందరు సరైన దృవ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.


# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం



**చర్చ: వైరా :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినం పురస్కరించుకొని జిల్లా 320 ఈ ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు మంగళవారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగ్గల మాధవికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సభ్యత్వం అందించారు. నూతన సభ్యురాలు అయిన సుగ్గల మాధవి ని క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత స్పాన్సర్ గా వ్యవహరించి క్లబ్బులో కి ఆహ్వానించి లయన్స్ క్లబ్ పిన్నును అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ను సునీత అందించారు ఈ సందర్భంగా రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజున ప్రతి క్లబ్ కూడా ఒక నూతన సభ్యుడిని చేర్పించాలని ఉద్దేశంతో ఈరోజు చేర్పించడం జరిగిందని అదేవిధంగా గవర్నర్ పిలుపుమేరకు క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలతో శ్రీ సత్య సాయి గోశాలకు గోవులకు గో గ్రాసం అందించిసేవా కార్యక్రమం నిర్వహించమని ఈ సందర్భంగా తెలిపారు మిషన్ 1.5 భాగంగా సభ్యత నమోదును రీజన్లో ఉన్న ప్రతి క్లబ్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. ప్రతి క్లబ్బులో నూతన సభ్యుడిని చేర్పించిన స్పాన్సర్ కు జనవరి 14 తారీఖు ఎం జె ఎఫ్ అభినందన కార్యక్రమంలో అవార్డును సర్టిఫికెట్ అందిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ గద్దె నీరజ సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించండి

## ఆర్జీ త్రీ జీఎంను కోరిన రచ్చపల్లి పాలకవర్గం



**చర్చ, రామగిరి:** తమ గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని రచ్చపల్లి గ్రామసర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ఆర్జీ త్రీ జీఎం సుధాకర్‌ను కోరారు. మంగళవారం ఆర్జీ త్రీ జీఎం సుధాకర్, ఓసీపీ టూ పీఓ రాజశేఖర్‌లను రచ్చపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామని, తమకు ఏర్పాటు చేసిన ఆర్అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూరీ చేయాలని, అలాగే కమ్యూనిటీ హాల్ లో డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం, వార్డ్ మెంబెర్ గుర్రాల స్వప్న రాంమూర్తి. సింగనవే న కీర్తన కుమార్. జాగిరి భూమేష్. మాజీ వార్డ్ మెంబెర్ కొల్లూరి భాగ్య నాగరాజు. ఆశాడాపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం



**చర్చ:వైరా** :ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, గుబ్బగుర్తి, అంజనాపురం గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అడవుల్లో మంటలు చెలరేగడం వల్ల వృక్ష సంపద, వన్యప్రాణులు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.అడవుల్లో నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం, పశువుల మేత కోసం గడ్డి కాల్చడం, వంటల అనంతరం మంటలను పూర్తిగా ఆర్పకపోవడం వంటి కారణాల వల్ల అడవి మంటలు ఏర్పడుతున్నాయని వివరించారు. మంటలు కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గుబ్బగుర్తి అటవీ శాఖ సెక్షన్ స్టాఫ్ జి. ఉపేంద్రయ్య,లు విజయ, అయోధ్యమ్మ, ఖాజాబీ పాల్గొని ప్రజలకు అడవి మంటల నివారణపై అవగాహన కల్పించారు.అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే అడవి మంటలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వినతి



**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలో మంగళవారం రోజున బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీ.సీ.లకు విద్యా, ఉద్యోగం స్థానిక సంస్థల లో 42% వాటా రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్.ఎగ్గోజు సుదర్శనాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో, కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం ఈ కార్యాలయంలో బీ.సీ హక్కుల సాధన సమితి నాయకులు వినతి పత్రాన్ని ఆర్డీవో, రామ్మూర్తికి ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనాచారి గారి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి వంగోజు భాస్కరా చారి,దేవోజు రాజమౌళి చారి ,గొట్టే ముక్కుల వెంకటేశం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత నెలలో బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపుతో బంధు విజయవంతం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి బీ.సీ ఉద్యమ తీవ్రతను తెలియజేయడం జరిగిందిముక్తకంఠంతో బీ.సీ.లకు 42% రిజర్వేషన్ను తీర్మానాన్ని చేసి 9 వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో ఆమోదించేలా అఖిలపక్షం బీ.సీ నాయకులను ఉద్యమానికి సమయుక్తం చేయాలని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా కార్యచరణ రూపొందించాలని లేనిచో ఉత్పత్తి కులాలుగా ప్రజలకు సేవలందించిన బీ.సీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**చర్చ :- హుస్నాబాద్:** పట్టణంలో మంగళవారం రోజున ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపుఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను స్థానిక మోడల్ జూనియర్ కళాశాల వద్ద ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగే ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలని విజయవంతం చేయాలని అన్నారుతెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు, మూడు రోజుల మహాసభల కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర స్థితి గతులు, సంక్షేమ హాస్టల్ల పరిస్థితులు మరియు విద్యారంగ సమస్యలు ఇలా అనేక అంశాలపై చర్చిస్తూ తీర్మానం చేయడంతో పాటు రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుకై కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులతో రాబోవు సంవత్సరపు కార్యక్రమాల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం ఆమోదించడం లాంటి చర్చలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అంజి.మరియు కళశాల కార్యదర్శి నిఖిల్.వర్షిత్,సుమంత్ సూచిత్ర,దీపిక,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల కోసం వినతి



**చర్చ, ములకలపల్లి** :ములకలపల్లి మండలం కంపగూడెం గ్రామం లోని యుపిఎస్ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడ నిర్మాణం గేట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన వివేకానంద బాలసభ సభ్యులు చౌటిగూడెం సర్పంచి తానం పద్మకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె కంపగూడెం అంగన్వాడీ కేంద్ర ప్రహరీ గోడ మంజూరు కృషి చేస్తానని యుపిఎస్ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు పాఠశాల ఆవరణలోని బోరు కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి నాయకులు గడ్డం బాబురావు తానం భాస్కర్ తానం చెంచయ్య గుడ్ షెఫర్డ్ సంస్థ సభ్యులు సాగర్, సుజాత తదితరులు పాల్గొన్నారు


## తిమ్మంపేట పంచాయతీ భవన అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**చర్చ,ములకలపల్లి** :మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ అదనపు గదుల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.నూతన పాలకవర్గం తొలి అడుగు:గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గం ఎన్నికైన తర్వాత చేపట్టిన మొదటి అధికారిక కార్యక్రమం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం పాతది కావడంతో పాటు, రికార్డులు భద్రపరుచుకోవడానికి తగినన్ని స్టోర్ రూమ్‌లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో హాజరైన నేతలు:ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, వివిధ వార్డుల సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

- **భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ప్రాప్తి**






**చర్చ: వైరా** : వైరా మండలంలో పులిగొట్ట లక్ష్మీనరసింహస్వామి గొల్లపూడి రామాలయం గొల్లినపాడు గరికపాడు పాలడుగు తాటిపూడి గొల్లపూడి వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై మరియు గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ప్రాప్తి చెందారు తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు ఆలయ పూజారి సతీష్ కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశి ని వ్యవహరిస్తారు. శ్రీమన్నారాయణకు సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరువేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారు ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శిన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో సకల ఏర్పాటు చేశారు శ్రీ కోదండ రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

- **జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.**
- **నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు.**
- **మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు**
- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** :సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని,తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫోటోలు, మెసేజ్ లు పంపుతూ బ్యాంక్ అకౌంట్లలో ఉన్న నగదును కాజేయాలని కొత్త కొత్త దారులు ఎంచుకుంటున్నారు. కావునా తెలియని వ్యక్తుల వద్ద నుంచి మెసేజ్ లు వస్తే ఓపెన్ చేయొద్దని ఎస్పీ సూచించారు.

**పోలీసుల వారి సూచనలు, నిబంధనలు..**

డిసెంబర్ 31వ తేదీన టపాసులు,మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం.నిబంధనలు విరుద్ధంగా విని యోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయ డంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై, రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తించినా,అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయి ంచినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు.

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందిమైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.అదేవిధంగా 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శు భాకాంక్షలను తెలియజేశారు

# తల్లాడలో ఘనంగా జరిగిన క్రిస్టియన్ సోదరుల ప్రేమ విందు


- **సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పలు సంఘాల క్రిస్టియన్ పెద్దలు**






**చర్చ:వైరా** :తల్లాడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వమతాలను సమదృష్టితో చూడాలన్న సంకల్పంతో క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు స్థానిక సంఘ పెద్దలతో ప్రేమ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం నూతనంగా నిర్మించబడుతున్న అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఉదయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ గ్రామాల క్రిస్టియన్ సోదరీ,సోదరీమణులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు చూపిన ప్రేమను అనుసరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రిస్టియన్ ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం ప్రభుత్వం చేత అందించబడుతున్న క్రిస్టమస్ ప్రేమ విందును ప్రతి ఒక్కరు స్వీకరించారు. అనంతరం పలువురుకు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆర్గనైజేషన్ (ఎన్. సీ. సీ,టి సి, ఏఐసీసీ) క్రిస్టియన్ నాయకులు మేకల ప్రసాదరావు, సంఘసాని శ్రీనివాస్,కె. కెనడి రాజు,ఐ. శ్రీనివాసరావు,కె.వి ఇశ్రాయేలు,టి.సాల్మన్ రాజ్,జి.బాబురావు, ఎం.ఇజ్రాయిల్. మండల కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.వి.ఆర్,మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్, గొడుగునూరి లచ్చిరెడ్డి,ఆర్.ఐ,టిడిపి నాయకులు ధూపాటి భద్రరాజు,సరికొండ శ్రీనివాసరాజు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు విశ్వాసులు తదితరులు అధికంగా పాల్గొన్నారు

# జాయింట్ చెక్ పవర్ దుర్వినియోగం అయితే జైలు శిక్ష తప్పదు







**చర్చ:- హుస్నాబాద్:** నియోజకవర్గంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్‌కు ప్రభుత్వం కఠిన హెచ్చరిక జాయింట్ చెక్ పవర్ దుర్వినియోగమైతే పదవి ఊడటమే కాదుజైలు శిక్ష తప్పదు జాయింట్ చెక్ పవర్

గ్రామ పంచాయతీ నిధుల నిర్వహణలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఉమ్మడి సంతకం కీలకమైన భద్రతా వ్యవస్థగా ప్రభుత్వం పేర్కొంది. అభివృద్ధి పనుల కోసం వెచ్చించే ప్రతి రూపాయికి వీరిద్దరి ఆమోదం తప్పనిసరి. అయితే వ్యక్తిగత, రాజకీయ విభేదాల కారణంగా చెక్ పవర్‌ను అడ్డుకోవడం గ్రామాభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పారదర్శకతతోనే గ్రామ పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన ప్రతి నిర్ణయం తప్పనిసరిగా గ్రామసభ తీర్మానం ద్వారానే జరగాలని ఆదేశించారు. నగదు లావాదేవీలకు బదులుగా ఆన్లైన్ చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఖర్చుల వివరాలను సమయానుకూలంగా రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా ఆడిట్ తనిఖీల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. పారదర్శకత పాటిస్తేనే ప్రజా ప్రతినిధులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని హెచ్చరించారు.అధికార దుర్వినియోగానికి ప్రజాధనాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడటం, పనులు పూర్తికాకుండానే బిల్లులు డ్రా చేయడం, తప్పుడు లెక్కలు చూపడం, సంతకాలు ఫోర్జరీ చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పదవి నుంచి తొలగించడమే కాకుండా జైలు శిక్ష విధించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని పేర్కొం దిఆధిపత్య పోరుతోకొన్ని గ్రామాల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ మధ్య ఆధిపత్య పోరు అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని అధికారులు గుర్తించారు. రాజకీయ కారణాలతో కావాలనే బిల్లులపై సంతకాలు చేయకుండా పనులను నిలి పివేస్తే ప్రభుత్వం కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించింది. విచా రణలో అభివృద్ధిని అడ్డుకున్నట్లు తేలితే,

ఉప సర్పంచ్‌కు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేసే అధికారం కలెక్టర్‌కు ఉందని స్పష్టం చేసింది.

# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.
ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న మరియు వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.
ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 38,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.
రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారుజిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు. యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భీమ్ కోరేగావ్ మహార్ వీరులకు నివాళులు అర్పిద్దాం



**చర్చ:- హుస్నాబాద్:** అంటరానితనాన్ని బానిసత్వాన్ని కూకటి వేళ్ళతో తీసివేసిన మాహర్లు మాలలు మహర్ల చరిత్రను ఎవరు చెరుపలేరు ప్రతి జనవరి ఒకటవ తేదీన భీమ్ కోరేగావ్ మహర్ వీరులకు నివాలూ అర్పిదాముభీమా కోరేగావ్ ఇది ఒక చరిత్రను లిఖించిన యుద్ధం తమ ఆత్మగౌరవం కోసం మహార్ వీరులు అణిచివేత మీద పోరాటం చేసిన వీరుల చరిత్ర,28000 మంది పిశ్వాల మీద విజయం సాధించిన 500 మంది దళిత మహార్ వీరుల విజయ గాధ,తమను అంటరాని వాళ్ళుగా చేసి సమాజంలో ఎన్నో చిత్రహింసలకు గురి చేసినటువంటి పిశ్వాలకు వ్యతిరేకంగా ఎదురించి పోరాడిన మహర్ల వీర పోరాట చరిత్ర, బ్రిటిష్ వారి తరపున ఉండి యుద్ధం కానీ వీళ్ళు బ్రిటిష్ వారి తరఫున ఉండి యుద్ధం చేశారు అసలు ఈ యుద్ధం ఎందుకు జరిగింది చేశారు అసలు ఈ యుద్ధం ఎందుకు జరిగింది మహారాష్ట్రలోని 30 కిలోమీటర్ల దూరంలో భీమా నదిని అనుకొని ఉన్న ఒక గ్రామం భీమా కోరేగావ్, అక్కడే చరిత్రలో నిలిచిపోయిన యుద్ధం జరిగింది,వారి రాజ్యంలో ఉండేటటువంటి దళిరాజ్యంలో ఉండేటటువంటి దళితులైన మహార్లను అంటరానివారుగా చూసేవారు ఎన్నో ఆంక్షలు విధించారు, మహార్ కులానికి చెందినవారు వారి నడుముకు చీపురు కట్టుకొని ఉండాలని ఆదేశించారు అలా ఎందుకంటే ఈ మహర్లు నడుచుకుంటూ వెళ్లేటప్పుడు వాళ్ళ ఖాళీ అడుగులు నేలపై పడితే వాటిపై ఎవరైనా అగ్రకులాల వాళ్ళు నడుచుకుంటూ వెళ్తే మైలు పడిపోతారని అందువలన నీ అడుగులు మీరే తుడుచుకుంటూ వెళ్లే విధంగా చీపురు కట్టుకోవాలని ఆదేశించారు, అంతేకాకుండా ఈ మహర్లు తమ మెడ నుండి గిన్నెలాంటి వస్తువును వేలాడ తీసుకోవాలని వారి నోటి నుండి ఉమ్ము వచ్చిన దానిలోనే ఉండాలని ఒకవేళ మీరు గిన్నెలో కాకుండా బయట ఉమ్మితే దానిని ఎవరైనా అగ్రకులాల వాళ్ళు తొక్కితే మైలు పడిపోతారని ఇంకా సూర్యుడు నెత్తి మీద కి ఉన్నప్పుడే బయటకు రావాలని ఎందుకంటే ఇతర సమయాల్లో బయటకు వస్తే ఈ మహర్ల నీడ అగ్రకులాల వారి మీద గాని అగ్రకులాలకు చెందిన వారి ఇండ్ల మీద గాని పడినా కూడా మైలు అని ఈ అంశాలను మహర్ల కులానికి చెందిన అందరూ తప్పక అనుసరించాలని ఆదేశించారు,ఇంకా ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు,ఆ రోజుల్లో దేశవ్యాప్తంగా దళితులపై ఎన్నో రకాలుగా ఆంక్షలు విధించి అణిచివేతకు గురి చేసేవారు కానీ ఈ పిశ్వాలు మహర్లపై చేసిన దుర్మార్గమైన అణిచివేత లాంటి వ్యవస్థ ఎక్కడా లేదని చరిత్రలో చెప్తుంటారు, ఈ మహర్లు యుద్ధ వీరులు వీళ్లను 17వ శతాబ్దంలో చత్రపతి శివాజీ తన మరాఠా సైన్యంలో నియమించుకున్నారు ఆయన "మహర్ రెజిమెంట్" అని కూడా ఏర్పాటు చేశారు అని గుర్తు చేసుకుందాము,ఇక మహర్లు తమ ఆత్మ గౌరవాన్ని ఎలా కాపాడుకోవాలి తమపై జరుగుతున్న ఈ అణిచివేత నుండి విముక్తి ఎలా పొందాలి అని ఆలోచించే ఆ సమయంలోనే ఈస్ట్ ఇండియా కంపెనీ తమ ఆక్రమణము భారతదేశంపై సాగిస్తూ వస్తుంది బ్రిటిష్ వాళ్ళు తమ సైన్యంలో ఎక్కువగా భారతీయులను నియమించేవాళ్లు ఇక బ్రిటిష్ వాళ్ళు తమ సైన్యం లోకి తీసుకోవడం మొదలుపెట్టారు వారికి సైన్యంలో శిక్షణ ఇచ్చారు బ్రిటిష్ వారు పిశ్వాల రాజ్యాని తమ హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్న విషయం మహర్ల సేనాపతి స్నిగ్నక్ తెలిసింది,పిశ్వాల రాజు అయిన రెండవ బాజీరావు వద్దకు వెళ్లి బ్రిటిష్ వారి తరపున పోరాటం తమకు ఇష్టం లేదని దేశం కోసం మనమందరం కలిసి పోరాడుదామని అని ఆ తరువాత తమని మీ సైన్యం లో మీతో పాటు చేర్చుకోవాలని తమ పైన ఉన్న ఈ ఆంక్షలు ఎత్తివేసి మీతో జీవించేలా చేయాలని కోరాడు కానీ బాజీరావు దానికి ఒప్పుకోలేదు మీరు ఎప్పటికీ అంటరాని వాళ్ళలాగే ఇలాంటి జీవితమే జీవించాలని మీ జీవితంలో ఇసుక రేణువంత మార్పు కోసం కూడా ఆలోచించవద్దని మీరు మా కాళ్ళ కింద కూలి లాంటి వాళ్ళని ఇప్పటికీ ఎప్పటికీ మీరు అంటరాని వాళ్లే అంటరాని వాళ్ళు గానే ఉంటారని చెప్పాడు,ఆమాటలు విన్న మహర్ల నెత్తురు మరిగిపోయింది మేము ఇప్పటివరకు మీ అన్యాయాలను అక్రమాలను భరిస్తూ వచ్చాం ఇప్పుడు మీకై మీరు మీ మరణ శాసనాన్ని రాసుకున్నారు, మహర్ల ధైర్యసాహసాలు ఎలా ఉంటాయో మిమల్ని మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది మా న్యాయమైన హక్కుల కోసం మీపై పోరాటం లో ఏ విధమైన తప్పులేదు అని చెప్పి మహర్ల నాయకులు అక్కడి నుంచి వచ్చేశారు,మహర్ల సముదాయం విరక్తి చెందింది గౌరవమైన జీవితం జీవించాలంటే యుద్ధం చేయడమే సరైనదిగా భావించారు ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున యుద్ధం చేయడానికి సిద్ధమయ్యారు,అది జనవరి ఒకటి 1818 వ సంవత్సరము లో క్యాప్టెన్ తో సహా 834 మంది బ్రిటీష్ సైన్యం భీమా కోరేగావ్ కి చేరుకుంది. అందులో 500 మంది ఇన్ఫెంటి సైన్యం ఉంది ,మిగతాది అశ్వదల సైన్యం వీళ్లంతా 25 మైళ్ళు భీమకోరేవ్ గావ్ చేరుకున్నారు సైన్యం అలిసిపోయి ఉంది. వారి ముందు యుద్ధానికి సిద్ధంగా ఉన్న 28,000 వేల మంది సైన్యం గల సైన్యం ఉంది వారిలో 20వేల మంది పాదతి దళం ,ఇంతమంది చూసిన కెప్టెన్ నిర్ఘంత పోయాడు అంత మంది సైన్యంపై తాము పోరాడడం కష్టము అని లోగిపోవడము శరణ్యం అని తమ సైనికులకు చెప్పాడు దానికి మహార్ సైన్యం ఒప్పుకోలేదు కచ్చితంగా మేము పోరాడుతామని చెప్పి యుద్ధ రంగంలోకి దూకారు,తమ రాజ్యాన్ని కాపాడుకోవాలని యుద్ధం చేస్తున్న పిశ్వాలు ఒకవైపు,మమల్ని బానిసలుగా ఈ వర్ణ వ్యవస్థ నీ ఈ కుల వ్యవస్థని నాశనము చేయడానికి మహర్ల సేన ఒక వైపు,యుద్ధం మొదలైంది ఈ యుద్ధము లో వాళ్ళు పడ్డ అంటారని తనము వారు గౌరము కోసం కసితీరా పోరాడి గెలిచారు, 28000 వేల మంది పిశ్వా సైన్యని 500 మంది మహార్ సైనికులు ఓడించారు, పిశ్వాల రాజు అయిన రెండవ బాజీరావు లోగిపోయాడు యుద్ధం ముగిసింది.ఇది ఏమైనప్పటికీ మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధంలో జరిగిన చివరి యుద్ధాలలో ఒకటిగా ఉంది, యుద్ధం పేష్వా ఓటమితో ముగిసిన తర్వాత కంపెనీ విజయంగా గుర్తించబడింది,ఈ యుద్ధంలో పోరాడిన దళిత మహర్ల వీరోచితం గురించి ప్రపంచమంతా మాట్లాడుకుంది.ఈ యుద్ధంలో పోరాడిన 500 మంది మహర్ల వీరత్వానికి గుర్తుగా ఒక స్మృతిచిహనన్ని నిర్మించారు,దానిపై యుద్ధంలో మరణించిన 49 మంది మహార్ సైనికుల యొక్క పేర్లను లిఖించడం జరిగింది,ఈ విజయ స్తంభాన్ని దర్శించడానికి మన రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మార్గదర్శి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదిన భీంకోరేగావ్ కి వెళ్ళి నివాళులు అర్పించేవారు,ఇది కులతత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరుగా అంబేద్కర్ అభివర్ణించారు,ఇప్పటి కి ఎప్పటికీ దేశము మొత్తము మహర్ల (మాలలు)పోరాటము చరిత్రలో ఎప్పుడూ జరుగలేదు మహార్లు (మాలలు) బానిసత్వా విముక్తికై ఎప్పటికీ పోరు బాట చేస్తారు అని దేశము మొత్తం వారికి నివాళాలు అర్పిస్తూ ఉంటారు.

# మరణించిన ఆయన కళ్ళు సజీవం

- తండ్రి మరణంలోనూ మానవత్వాన్ని చాటిన
- గోదావరిఖని జర్నలిస్టు సోదరులు..





**చర్చ,గోదావరిఖని:** మరణించిన ఆయన కళ్లు ఈ లోకాన్ని చూస్తున్నాయి.గోదావరిఖని పరుశరాం నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మామిడి రాయలింగు (72)అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. తండ్రిని కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న సమాజ హితం కోసం ఆలోచించి అతని నేత్రాలను దానం చేయడానికి జర్నలిస్టులైన వారి కుమారులు మామిడి కుమారస్వామి, సత్యనారాయణ మరియు కుటుంబసభ్యులు అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ తండ్రి రాయలింగు నేత్రాలను మంగళవారం దానం చేశారు. గోదావరిఖని శాలపల్లి లోని మృతుడి కుమారుడు మామిడి కుమారస్వామి నివాసంలో ఈ నేత్రదాన కార్యక్రమాన్ని సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు ద్వారా విజయవంతంగా నిర్వహించారు. వారి నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నిండనుంది. వ్యక్తిగత దుఃఖంలోనూ దానగుణం ఎలా ఉండాలో ఈ సోదరులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పలువురు ప్రశంసించారు. ఇందుకు సహకరించిన మృతుని భార్య లక్ష్మీతోపాటు వారి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కార్యదర్శి, ఎంబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్ ,పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు పెద్దపల్లి సత్యం, సాగర్, జక్కం సత్యనారాయణ,అరెల్లి. కుమార్,వ ుధుకర్,విజయ్,బైరం సతీష్,శేఖర్, రవిందర్ ,కోడం రఘు,డాక్టర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.రహీం, మాజీ కార్పొరేటర్లు వెంగల బాపు పద్మ, కృష్ణవేణి, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షుడు భూమళ్ళ చందర్, డివిజన్ ఇంచార్జీ ఈదునూరి రవి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీలో బైల విరుద్ధంగా అన్ని అక్రమాలే... పాయం ఆరోపణ






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంగళవారం నాడు సొసైటీ సభ్యులతో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయంస త్యనారాయణ ఆదివాసి సేన నాయకులు ఎలకమ్ రామకృష్ణ. మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు. కాక సురేష్. సోడి సురేష్ లు టీజీ ఎండీసీ పిఓ ఆఫీసులో మరియు జిల్లా కలెక్టర్ ఆఫీసులో సంయుక్తంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.శ్రీకొమరం భీం ఆదివాసి మహిళ ఇసుక సొసైటీ 2020 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ అయితే అందులో 22 మంది కమిటీ సభ్యులుగా ఉండగా గత రెండు మూడు నెలలు లో గోదావరి నుండి ఇసుక డంపు చేయకుండానే నలుగురు వ్యక్తులకు అగ్రిమెంటు రాసిచ్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. ఒక సొసైటీ పేరుతో రెండు కమిటీలతో అగ్రి అగ్రిమెంట్లు రాయించుకున్న రేసింగ్ కాంట్రాక్టర్లు ఇరిగేషన్ అధికారులు చూయించిన గోదావరి పాయింట్ నుండి కాకుండా వారికి ఇష్టం వచ్చిన చోట తవ్వకాలు తవ్వుతూ డంపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ యొక్క సొసైటీలో అనేక అక్రమాలు దాగున్నాయని ప్రస్తుత కమిటీ అధ్యక్షురాలు దగ్గర ఎలాంటి ఒరిజినల్ పుస్తకాలు గాని డాక్యుమెంట్లు గానీ లేవని ఆరోపించారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే ఆ యొక్క ఇసుకను ఆన్లైన్ పెట్టకుండా ఆపి పూర్తిస్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని డిమాండ్ చేశారు..

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేనిని పరామర్శించిన

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై, ఖమ్మంలో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెం వచ్చిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోండం వెంకన్న గౌడ్, ఆచార్యులు, వెంకటేశ్వర్లు చింతా నాగరాజు, మాలోత్ కోటినాయక్, డిష్ నాగేశ్వరరావు, భావ్ సింగ్, కూరాకుల వెంకన్న, సోములగూడెం ఉప సర్పంచ్ ఎలికా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన యక్షగాన కళాకారుడు


### ఐ ఆర్థిక సహాయం చేసిన మాజీ ఉపసర్పంచ్ మంచర్ల వెంకన్న



**చర్చ,డిసెంబర్ 30 మంగపేట :** మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నీరు పేద వృద్ధ యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు మాజీ ఉప సర్పంచ్ మంచర్ల వెంకన్న నివాళులు అర్పించి 2000/-రూ ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ,మహా భారత ఇతిహాసాలను పద్యాల రూపంలో నాటికల రూపంలో గడ్డం సమ్మయ్య ఎన్నో నాటిక ప్రదర్శనలు చేశారని అన్నారు.
వారి మృతి కళా ప్రపంచానికి తీరనిలోటని కళాకారులు వారి కళ ద్వారా ప్రజలకు జ్ఞాన విజ్ఞాన ప్రదర్శనలు చేసినప్పటికీ వారెప్పటికీ పేదవారిగానే మిగిలిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రమణక్కపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పర్వదినం

### ఏటూరునాగారం రామాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**చర్చ, డిసెంబర్ 30 ఏటూరు నాగారం :** ఏటూరునాగారం మండల కేంద్రం లోని రామాలయం లో మంగళవారం ముక్కోటి ఏకాదశి,వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం నుండి అర్చకులు ఏళ్ల ప్రగడ నాగేశ్వరరావు శర్మ, చైర్మన్



అలువాల శ్రీనివాస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఈరోజు మహా విష్ణువు కు ప్రీతి కరమైన రోజు కాబట్టి ఆలయ ప్రాంగణంలో మహిళలచే సామూహిక కుంకుమ అర్చన,ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు కుటుంబ సభ్యులతో వేకువజామునుంచే ప్రాంగణంలో ఆయా దేవాది దేవతల దర్శనం చేసుకొని, ఆలయానికి అధిక సంఖ్యలో పోటెత్తారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం గుండా లోనికి ప్రవేశించి మొక్కలు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ అలువాల శ్రీనివాస్, గుంత రమేష్, తాడూరి దీన బందావ స్వామి, కత్తెర శ్రీనివాస్,గంపల శివ, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మా దేహం ముక్కలైన...ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం-ఎస్ఎఫ్ఐ

**- విద్యారంగ సమస్యలు పరిష్కారానికి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ.**

**- స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.**

**చర్చ ములకలపల్లి:** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల,జగన్నాథపురం ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు.. దేశంలోని 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం పట్టణంలో స్వసంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిన నుండి దేశంలో అనేక విద్యారంగ సమస్యలు పరిష్కారానికి బాటలు వేసిందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగొచ్చి విద్యారంగ సమస్యలు పరిష్కారానికి బాటలు వేసిన చరిత్ర ఎస్ఎఫ్ఐ దని అన్నారు. ఏబీవీపీ ఇతర విద్యార్థి సంఘాల దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని అన్నారు. విద్యార్థుల సమస్యల లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరసిర పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. కేంద్ర




రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యాయని అన్నారు. ప్రైవేట్ విద్యా రంగ సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యా రంగ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగ సంస్థలను వెనక్కి నేడుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు అధికంగా నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగా సంస్థలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నేటికీ కీలకమైన శాఖ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చందు, నాగచైతన్య, సాంబ, సంజయ్, అభి, కావ్య, లావణ్య, ప్రియ, శివ, సందీప్, దీక్షిత్, యోదా, లక్ష్మణ్, మణికంత, తదితరులు పాల్గొన్నారు.


## మేడారం ఎస్ఐ గా అచ్చ కమలాకర్



**ములుగు జిల్లా ,చర్చ డిసెంబర్ 30,తాడ్వాయి :**మండలం పరిధిలోని మేడారం పోలీస్ స్టేషన్కు నూతన ఎస్ఐగా అచ్చ కమలాకర్ను నియమించారు. గతంలో గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్లో రెండు సంవత్సరాల పాటు ఎస్ఐగా విధులు నిర్వర్తించిన కమలాకర్, తన సేవలతో మంచి పేరు సంపాదించుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, చట్టంపై పట్టు, ప్రజలతో సమన్వయం వంటి అంశాల్లో కమలాకర్ ప్రత్యేక గుర్తింపు పొందారని సహచరులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యలకు తక్షణ స్పందన వంటి అంశాల్లో ఆయన సమర్థంగా పనిచేశారని సమాచారం. మేడారం పోలీస్ స్టేషన్ పరిధి, జాతర కాలంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు అవసరమైన ప్రాంతం కావడంతో, అనుభవం ఉన్న అధికారిని నియమించినట్టు తెలుస్తోంది.

## భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి





**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలు కిటకిటి లాడాయి. ఉత్తర దర్శనం ద్వారా భక్తులు గోవిందస్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే ప్రభాకర్ రావు మాట్లాడుతూ.ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉత్తర దర్శనం అత్యంత వైభవోపేతంగా నిర్వహించామన్నారు. ఉత్తర ద్వారం దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలు తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ మంతెన ప్రభాకరరావు, ఆలయ డైరెక్టర్లు వైద్యం కిరణ్ ప్రసాద్, జనగామ రవీందర్ రావు ముత్తినేని అశోక్ రావు, తణుకు ఆంజనేయులు, బెజుగం శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి ,తెరాల మారుతి, మహిళలు భక్తులు నార్ల విజయ లక్ష్మి చొల్లేటి లత, గౌరి శెట్టి భవాని, నిరుమల్ల మాధవి, పాల్గొన్నారు.

## హిందూ సమాజాన్ని కించపరిచి వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ అన్వేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- బి మంగపేట బిజెపి నాయకులు





**చర్చ, డిసెంబర్ 30 మంగపేట :**భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు మూతి రవి ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ వద్ద ఇటీవల ప్రసారమైన నా అన్వేష్ యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ యువమోర్చా నాయకులు సుమారు గంటసేపు నిరసన కార్యక్రమం చేపడుతూ అన్వేష్ చిత్రపటాన్ని దగ్ధం చేయడం జరిగింది. హిందూ సమాజాన్ని కించపరిచేలా మాట్లాడటం ఖండనీయమని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత యూట్యూబ్ ఛానల్ నిర్వాహకునుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు వారి చానల్ ను వెంటనే నిషేధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల జానకిరావు, రామిడి సురేష్ పటేల్, యర్రంగారి వీరన్ కుమార్, కటుకోజు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శిలు బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, మూతి తిరుపతి రామటెంకి సందీప్, కోగుశేఖర్, తోలెం శంకర్, ఇండ్ల నరసింహారావు, కాక శేఖర్, లక్ష్మి ,జైపాల్ రెడ్డి, ప్రభాకర్, రాంబాబు మొదలగువారు పాల్గొన్నారు

# పారిషియన్ వ్యానిశర్ నవల ఆవిష్కరణ

- 13 ఏళ్ల అవ్యక్త గెల్ల కాలగమన నవల
- వ్యాపారుల విద్యావేత్తల అభినందనలతో
- సాహిత్య ఆధ్యాత్మిక కళలతో అలరాడిన
- తాటిపల్లి ప్రాంగణం
- తెలుగు ఇంగ్లీషు భాషలో నవల
- ఆవిష్కరణ లక్ష్మీ సరస్వతి కటాక్షాన్ని సొంతం చేసుకున్న
- తాటిపల్లి వారి మనవరాలు
- ప్రశంసించిన విద్యావేత్తలు
- రచయితలు వ్యాపారులు
- పాటలు తెలుగు అనువాదానికి సత్కారం.















షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు , 13 ఏళ్ల అమెరికా మనవరాలు పార్షియన్ వానిషర్ నవలను అతి చిన్న వయసులో గత నేటి కాల గమన తీరుతెన్నులను కళ్లకు కట్టినట్టుగా రచన చేసి రూపుదిద్దిన సందర్భంగా జరిగిన పుస్తకావిష్కరణ సమావేశం కొత్తగూడెం తాటిపల్లి ప్రాంగణంలో జరిగినది.తాటి పల్లి కుటుంబ మనవరాలు ప్రవాస భారతీయ సంతతికి చెందిన కుమారి అవ్యూక్త రచించిన ఇంగ్లీషు తెలుగు నవలను, ముఖ్య అతిథులు ఇండియన్ వైశ్య ఫెడరేషన్ జాతీయఅధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా, విద్యాసంస్థల విద్యా సంస్కర్త, వ్యాపార వేత్త, దోసపాటి వెంకటేశ్వరరావు ,ఆత్మీయ అతిథులుగా లైన్స్ క్లబ్ ప్రము ఖ్, కోనేరు పూర్ణచంద్రరావు,ఏరియా మేనేజర్ రాజేంద్రబాబు, ప్రముఖరాజకీయ,సంఘసంస్కర్త సాబీర్ పాషా తెలుగు ఇంగ్లీష్ లో ఉన్నటువంటి నవలలను ఆవిష్కరించారు. పారిషియన్ అదృశ్యాలు- పారిషియన్ మాయావి ,నాటి నేటి తరం తీరుతన్నులతో పొందుప రచబడిన అధ్యాయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయంగా ఉన్నాయి.ప్రముఖ వ్యాఖ్యాత, కార్యక్రమ నిర్వాహకులు తేరాల వీరభద్రరావు నవల ధారావాహిక తీరు తెన్నులను కళ్లకు కట్టినట్లు వ్యాఖ్యానం చేశారు రచనల సారాంశము పాటల రూపంలో సాగిన సాహిత్య ప్రాంగణం అందరిని మంత్రముగ్ధులను చేసింది నవలను రచించిన అవ్యక్త అమ్మమ్మ తాతయ్య తాటిపల్లిరాజేశ్వరి శంకర్ బాబుల ఆశీర్వచన పాట అవయుక్త గెల్లా నీ తాతనోయి ...నా మదిని కదిలించే ఉయ్యాలఓయీ.. రాజరాజేశ్వరి శంకరుల ఆశీస్సు నీ వెంట ఎప్పుడూ నిండు గుండెను... తాటిపల్లి వారి ఆశీస్సులమ్మ అందుకో తాతయ్య అమ్మమ్మ మనస్సు... అనే పాట,వారి సంతోషానికి, పిల్లల విద్యోన్నతి ఆనందానికి అవధులు ఆకాశానంటాయి.ఈ సందర్భంగా సమావేశ సభాస్థలిలో జరిగిన ఆధ్యాత్మిక సాంస్కృతిక విద్యా కార్యక్రమాలు అమృత వర్ధిని సంగీత గాన కచేరి ప్రముఖ్ అలిపి రెడ్డి ఉదయభాస్కర్ శిష్య బృందం, శ్రీ సరస్వతీ శిశు మందిర్ కూలి లైన్ పాఠశాల ఆచార్యులచే ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక నృత్య సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.పారిషియన్ మాయావి అదృశ్యాలుగా తెలుగు వాఖ్యాన సంపుటి పారిషియన్ గత ప్రస్తుత చరితాన్ని ఇప్పటి అప్పటి కాలగమనాన్ని గత ఛాయాచిత్రాల ద్వారా పారిషియన్ మాయావి అదృశ్యాలుగా రచయిత్రికుమారి అవ్యక్త ఇంగ్లీషు పదగుంభాలను తెలుగులో పదిలపరచబడిన తీరుతెన్నుల వాఖ్యానం పలువురిని ఆకర్షించింది.కుమారి అవ్యక్త నవల రచనను సంతోష సంబరాలతో తాతయ్య అమ్మమ్మలు జరుపుకునే తీరుతెన్నులు అందరూ అనుసరించే విధంగా కార్యక్రమం అలరించింది.విద్యా సంస్కర్త లు ముఖ్య అతిథులు రచయిత్రి కుమారి అవ్యక్తనుఆశీర్వదిస్తూ ప్రశంసా ప్రసంగాలు చేశారు నవలా రచయితగా మిస్ టీన్ గా ప్రశంసలు అందుకున్న రచయిత్రి అవ్యక్త మనవరాలు గా జన్మించటం అదృష్టం అంటూ పేర్కొంటూ ప్రసంగించే అమ్మమ్మా తాతయ్యల, నానమ్మ తాతయ్యల సందర్భ ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి నవల రచనను, అధ్యాయాలు గా,పాటల రూపంగా అందించిన రామానుజమ్ ఆర్ ఎస్ ఆచార్య ను నవలా రచయిత్రి అవ్యక్త తాతయ్య వసుంధర షాపింగ్ మాల్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె ఛారిటీ చైర్మన్ కే వి రంగా కిరణ్, రాజకీయ సంఘ సంస్కర్తలు నాగ సీతారాములు, ఆళ్ల మురళి,తూము చౌదరి, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, నాగేంద్ర త్రివేది, గుడాల అచ్యుత రావు, బోగ నారాయణ,అయిత ప్రకాష్ రావు,కూర శ్రీధర్, కంభంపాటి రమేష్, దార రమేష్,వందనము శ్రీధర్, గునిపాటి ఆనంద్, రాజేంద్ర అగర్వాల్,సరంజన్ అగర్వాల్ , భజరంగ్ అగర్వాల్ విద్యా సంస్క ర్త అబ్దుల్ బాసిత్ ,డాక్టర్లు,న్యాయవాద ప్రముఖ్ పలివెల సాంబశివరావు,పలువురు విద్యావేత్తలు, విశ్రాంత మండల అధికారి విద్యా ప్రముఖ్ డాక్టర్ ప్రభుదయల్, సంఘ ప్రముఖ్ లు పిల్లి రాజేశ్వరరావు,గుర్రం వెంకటరెడ్డి, వాసవీ క్లబ్ సంచాలకులు, దేవీ వాసవీ కన్యకా పరమేశ్వరి పరివార మహిళా సమితి, ఉపాధ్యాయులు,రచయితలు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆచార్యులు స్రవంతి, సాహితీ కల్పనలు,ఆచార్యబృదం పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టుగా బ్రతకడం ఒక వరం

- కమ్యూనిస్టులు మరణించిన ప్రజల హృదయాలలో జీవించి ఉంటారు.
- అమరజీవి బరిగెల సాయిలు 7వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**అమరజీవి కామ్రేడ్ బరిగెల సాయిలు ఏడవ వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బరిగెల సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తూ బరిగెల సాయిలు కొత్తగూడెం ప్రథమ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అనేక సేవలు చేశారని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జాతీయ ఉపాధ్యక్షులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు కొనసాగించిన వ్యక్తిగా ప్రజాసంఘాల నిర్మాణంలో తన జీవితాన్ని అంకితమిస్తూ విద్యార్థి యువజన నాయకుడిగా ప్రజానాట్యమండలి కళాకారుడిగా కార్మిక నాయకుడిగా విజ్ఞానవంతుడుగా విప్లవకారుడుగా సమాజ శ్రేయస్సుకోసం ఎనలేని సేవలను అందిస్తూ అకాల మరణం చెందడం భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలకి తీరని లోటుగా భావిస్తూ అతను లేకుండానే ఏడు సంవత్సరాలు గడవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని సాబీర్ పాషా అన్నారు.రామవరం సిపిఐ పార్టీ బ్రాంచ్ కార్యదర్శి మద్రి గోపికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు వంగా వెంకట్ గనిగల వీరస్వామి కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి కంచర్ల జమలయ్య జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఫయుం దాదా, జిల్లా సమితి సభ్యులు డి శేషయ్య, మునిగడప పద్మ ,రామవరం సిపిఐ టూ టౌన్ పరిధి ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం డివిజన్ కార్యదర్శి మండల రాజేశ్వరరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ సందెబోయిన శ్రీనివాస్, సూదనాల రమేష్,ముంజ శశికాంత్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్కే ఖయ్యూం, జావిద్, కొయ్యడ రవి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్ ,కొత్తగూడెం టౌన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అంకుష్,టు ఇంక్లైన్ మాజీ సర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యులు గుగులోతు నగేష్ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్,గోగుల కొండయ్య ,కొరిమి సురేష్, జలీల్, బరిగెల సత్యనారాయణ, పాటి మోహనరావు
టోపీ సత్యనారాయణ, ఉర్సు సుదర్శన్,జనగాం రాజయ్య, దాసు,అల్లకొండ గోపి, కన్నయ్య, బడుగు రమేష్ భాస్కర్, మొగిలి, ఎన్ కృష్ణ, కుటుంబ కుటుంబ సభ్యులు బరిగెల సంపూర్ణ ,బరిగెల ప్రవీణ్, పద్మ లతా, బరిగెల భూపేష్, శ్రీలత, సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, లావణ్య సురేష్, రాజకుమార్,మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కె షాహిన్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కోయాడ వెంకన్న సామర్ల సమ్మయ్య కొత్తూరు మదనయ్య ఇండిగపల్లి శంకర్ మాటేటి అంజయ్య, తదితరులు పాల్గొని వర్ధంతి సభలు విజయవంతం చేశారు


# రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**చర్చ,పెద్దపల్లి:**జూలై వరకు కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం
పెద్దపల్లి కూనారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని ఆర్డీఓ కు సూచించారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జూలై నాటికి ఆర్ఓబీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించారు. మార్చి నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలన్నారు.రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలన్నారు. అతిథి గృహం వద్ద విఐపి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఏప్రిల్ నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ మీట్రోడ్ మరియు ట్రాక్ లో భద్రాద్రి జిల్లా విద్యార్థుల ప్రతిభ




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :మేడ్చల్ జిల్లాలో జరిగిన 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ మీట్రోడ్ మరియు ట్రాక్ లో భద్రాద్రి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడం జరిగింది సున్నం లక్ష్మీ ప్రియ అండర్ 14 ట్రాక్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ గెలిచింది, అలాగే తూనెమ్ శ్రావ్య అండర్ 14 రోడ్ విభాగం లో బ్రాంజ్ మెడల్స్ గెలుపొందింది , భద్రాద్రి కలెక్టర్ వారికి సైకిల్ ఇచ్చి ఎంతో ప్రోత్సాహించడం వల్లే వారి విజయాలు సాధించామని తెలియజేశారు, అలాగే ఎస్జి ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ కుమార్, నాగలక్ష్మి, డివైఎస్ఓ పరంధామ రెడ్డి పిల్లల్ని అభినందించారు

## రైతు ఖాతాల్లోకి సన్న వడ్ల బోనస్ డబ్బులు



చర్చ,పెద్దపల్లి:డిసెంబర్ -30:పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ - 2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీస మద్దతు ధర చెల్లించి 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలియజేశారు.ఖరీఫ్-2024-25 లో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించినట్లు తెలిపారు.

నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకం ధాన్యం కొనుగోళ్ళ బోనస్ ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.సిఎంఆర్ డెలివరీ లో భాగంగా, ప్రభుత్వ నిబంధనల మేరకు ఖరీఫ్ 2024 25 సీజన్ కి సంబంధించి వందశాతం, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79 శాతం ,ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి కూడా సిఎంఆర్ డెలివరీ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## సిపిఐ, ప్రజాసంఘాల్లో 30 మంది యువకులు చేరిక

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో చేరిన యూత్
- కొత్తగూడెం 50వ డివిజన్-28వార్డులో సిపిఐకి మరింత పెరిగిన బలం



చర్చ భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణ పరిధిలో 50వ డివిజన్, మున్సిపల్ 28వ వార్డు (నెహ్రు బస్తి, రామాటాకీస్) ఏరియాకు చెందిన 30 మంది యువకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో మంగళవారం సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో యువకులు స్టాలిన్, సాయి, కార్తీక్, జేమ్స్, అమ్ములు, సంజయ్ తదితర 30మంది యువకులకు సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీ, ప్రజాసంఘాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ యువకుల చేరికతో 50వ డివిజన్లో సిపిఐకి మరింత బలం పెరిగిందని, నూతనంగా చేరిన యువకులు డివిజన్ పరిధిలో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిస్కారాని కృషిచేయాలని, అదేవిధంగా పేదవర్గాల సేవలందించి చేరువకావాలని సూచించారు

## కొత్తగూడెం ఏరియా పివికే-5 ఇంక్లైన్ లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి గేట్ మీటింగ్



చర్చ, సింగరేణి, కొత్తగూడెం :మంగళవారం ఉదయం పిసికే-5 ఇంక్లైన్ లో పిట్ కార్యదర్శి హుమాయూన్ అధ్యక్షణ గేట్ మీటింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సంస్థకు నూతన బొగ్గు బ్లాకులు తీసుకొచ్చి సింగరేణి మనుగడను కాపాడాలని అన్నారు,కార్మికులకు సొంత ఇంటి పథకం అమలుచేసి ప్రతి కార్మికుడికి 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు,యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డాయి,అదేవిధంగా సంస్థ ప్రవేట్ పరం కాకుండా కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు,మరియు కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమ్మెకు సైతం వెనకడబోమని స్పష్టం చేశారు,క్వాలిటీ బొగ్గు వచ్చే పీకే ఓసీ డీప్సైడ్ బ్లాక్ ను వేలంలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరించాలని,సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై నిన్న జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కార్మికుల సమస్యల పరిష్కారానికై మాట్లాడారని అన్నారు,సింగరేణి స్థితిగతులు, కార్మికుల సమస్యలపై ఎప్పుడూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య,నాయకులు ఎస్ నాగేశ్వరరావు,కమల్, సాయి పవన్, భుక్య రమేష్,రామచందర్, క్రాంతి, రమణ,ఆకుల శ్రీనివాస్,సుమన్,మదనయ్య,ఇరప కృష్ణ,ధర్మ,శేషయ్య, దేవసింగ్,తాతిదారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు అదుపులోనే వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ

హైదరాబాద్, డిసెంబర్ 30: తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్య లు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు. మహిళా పోలీసులు భేష్.తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది




ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొదటి స్థానంలో తెలంగాణ. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.సైబర్ నేరాలు తగ్గాయ్.దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్.తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.సీఐడీ విచారణలో నయీమ్ కేసు.ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామ న్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించా మన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# కొండగట్టుకు మహర్దశ సాకారం కానున్న ఏళ్లనాటి కల 3న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భూమిపూజ

కొండగట్టు : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తుల ఏళ్లనాటి కల సాకారం కాబోతుంది. ఏడాదిన్నర క్రితం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వంద గదుల నిర్మాణానికి హామీ ఇవ్వగా.. జనవరి 3న భూమి పూజ జరగనుంది. సుమారు రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో నిర్మించనున్న 96 గదుల ధర్మశాల, దీక్షా పరుల మాల విరమణ మండపానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేయనున్నారు. కొండగట్టు అంజన్నకు, పవన్ కళ్యాణ్‌కు మధ్య ఒక విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉంది.గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు, ప్రచార రథంపై పవన్ కళ్యాణ్ ప్రమాదవశాత్తు విద్యుదా ఘాతానికి గురయ్యారు. ఆ ప్రమాదం నుండి తృటిలో ప్రాణాపా యం తప్పడంతో.. తాను అంజన్న కృప వల్లే బ్రతికానని ఆయన బలంగా నమ్ముతారు. ఆ కృతజ్ఞతతోనే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన 'వారాహి' వాహనానికి కొండగట్టులోనే పూజ చేయించి ప్రచారాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జూన్ 29న ఆలయాన్ని దర్శించినప్పుడు.. అక్కడి వసతుల లేమిని గమనించి, వంద గదుల నిర్మాణం చేపడతానని



మాటిచ్చారు.ప్రస్తుతం కొండగట్టుపై భక్తుల వసతి సౌకర్యాలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. ఆలయ నిర్వహణలో ఉన్న సుమారు 35 గదులు కూడా ఏమాత్రం సౌకర్యవంతంగా లేవు. నిత్యం వేలాదిగా తరలివచ్చే భక్తులకు కనీసం తలదాచుకునే చోటు దొరకడం లేదు. రాత్రిపూట బస చేయాలనుకునే భక్తులు గదులు దొరక్క ఆరుబ యట చలిలోనే నిద్రించాల్సి వస్తోంది. ఉన్న కొన్ని గదుల్లో నీటి సరఫరా, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక సదుపాయాలు మృగ్యమ య్యాయి. 20 గదుల మారుతీ నిలయం సహా పాత గదులన్నీ శిథిలావస్థకు చేరాయి. ఇప్పుడు టీటీడీ నిధులతో నిర్మిం చబోయే ఆధునిక ధర్మశాల భక్తుల ఈ ఏళ్లనాటి కష్టాలను తీర్చనుంది.ఈ ప్రాజెక్టు కోసం 'వై ' జంక్షన్ సమీపంలోని ఘాట్ రోడ్డు పక్కన ఉన్న స్థలాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు ఇప్ప టికే పరిశీలించి ఆమోదించారు. ఎమ్మెల్యే సత్యం, ఆలయ ఈవో శ్రీకాంతరావు లేఖలు రాస్తూ పవన్ కళ్యాణ్‌ను అనుసరించడం, ఆయన చొరవతో టీటీడీ బోర్డు నుండి నిధులు మంజూరు కావ ం చకచకా జరిగిపోయాయి. మాలధారణ చేసే స్వాము లకు విడిగా మాల విరమణ మండపం నిర్మించడం వల్ల ఆలయ ప్రాం గణంలో రద్దీ తగ్గి, సాధారణ భక్తులకు కూడా ఇబ్బంది లేకుండా దర్శనం లభిస్తుంది. జనవరి 3న జరగనున్న భూమి పూజతో కొండగట్టు అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం మొదలుకానుంది.

# నవీన్ యాదవ్ ఎన్నికను రద్దు చేయాలి హైకోర్టులో పిటిషన్

జూబ్లీహిల్స్ ఎన్నికలు ముగిసి.. ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన నవీన్ యాదవ్ విజయం సాధించి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని.. తొలిసారి ప్రసంగించారు. ఇదిలా ఉంటే ఈ ఎన్నికపై ఇంకా పలు ఆరోపణలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా నవీన్ యాదవ్ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ.. బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత సోమవారం నాడు హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు.వాస్తవాలను కప్పిపెట్టి నామినేషన్ సమర్పించారని. అలానే ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని. అందుకే నవీన్ యాదవ్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం. నామినేషన్ సందర్భంగా అభ్యర్థి సమర్పించిన అఫిడవిట్‌లో వారి ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర, విద్యార్హతలు తదితరాలను వెల్లడించాల్సి ఉందని సునీత తెలిపారు. అలా వెల్లడించని పక్షంలో వారి ఎన్నికను రద్దు చేయొచ్చని సుప్రీం



కోర్టు తీర్పు స్పష్టంగా ఉందన్నారు.అయితే, దీనికి విరుద్ధంగా నవీన్ యాదవ్ తన అఫిడవిట్‌లో ఆయన నేర చరిత్ర వివరాలను పూర్తిస్థాయిలో వెల్లడించలేదని మాగంటి సునీత ఆరోపించారు. నవీన్ యాదవ్ సమర్పించిన నామినేషన్ లోపభూయిష్టంగా ఉందని.. దాన్ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించాల్సి ఉందని ఆమె తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికల అధికారికి పలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని.. కనుక ఆయన ఎన్నికను రద్దు చేయాలని మాగంటి సునీత తెలంగాణ హైకోర్టును కోరారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. త్వరలోనే దీనిపై విచారణ చేపట్టే అవకాశం ఉంది అంటున్నారు. తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల సందర్భంగా.. తొలిసారి ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టిన నవీన్ యాదవ్ తన తొలి ప్రసంగంతోనే అందరి దృష్టిని ఆకర్షించారు. ఎమ్మెల్యే హోదాలో తన మొట్టమొదటి ప్రసంగంతోనే నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో నవీన్ యాదవ్ భావోద్వేగానికి గురయ్యారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి.. గెలిపించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# అలర్ట్ న్యూఇయర్ వేళ పోలీసుల కీలక సూచన

హైదరాబాద్, డిసెంబరు 30 : నూతన సంవత్సర వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో ని సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈ వేడుకల అనంతరం ప్రజలు ఇంటికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా క్యాబ్, ఆటో, బైక్ సేవల విషయంలో ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావ్ భూపాల్ విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సర వేడుకల రాత్రి నగరంలో రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబ్‌లు రాకపోవడం, ఆటో లేదా బైక్ డ్రైవర్లు చెప్పిన ప్రాంతానికి రావడానికి నిరాకరించడం, లేదా సాధారణం కంటే అధికంగా డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని జాయింట్ సీపీ




తెలిపారు అటువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. ఆటో, క్యాబ్, బైక్ డ్రైవర్లు అధిక చార్జీలు అడిగినా, లేదా బుక్ చేసిన క్యాబ్ రావడంలో నిర్లక్ష్యం చూపినా వెంటనే ఈ 94906 17346 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గజరావ్ భూపాల్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల అనంతరం రాత్రి వేళ ఒంటరిగా ప్రయాణించే వారు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరమంతా ట్రాఫిక్ పోలీసులు, పేట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణానికి అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

# సంవత్సరానికి రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు జీహెచ్‌ఎంసీ ఆమోదం

హైదరాబాద్: నగరాన్ని అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దే దిశగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అడుగులు వేస్తోంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 11,460 కోట్ల భారీ బడ్జెట్ ముసాయిదాకు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి బడ్జెట్ కేటాయింపులను సుమారు రూ. 745 కోట్లు పెంచడం విశేషం. నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, జీహెచ్‌ఎంసీలో విలీనమైన 27 స్థానిక




సంస్థల పరిధిలోని అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని అధికా రులు ఈ ప్రతిపాదనలను సిద్ధం చేశారు.ఈ బడ్జెట్‌లో సింహభాగం నిధులను నగర రహదారుల రూపురేఖలు మార్చేందుకు కేటాయించారు. ముఖ్యంగా 'సమగ్ర రహదారి నిర్వహణ కార్యక్రమం', 'హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ప్రాజెక్టుల ద్వారా ప్రధాన రహదారులు, వంతెనల ఆధునీకరణకు పెద్దపీట వేశారు. మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రూ. 90 కోట్ల గ్రీన్ బడ్జెట్‌ను, పారిశుధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం రూ. 746 కోట్లను కేటాయించారు.

## టీడీపీ కార్యాలయంలో 'కొత్త' సందడి



**అనంతపురం:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కొత్త సందడి నెలకొంది. పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఇతర కమిటీ నాయకులు రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం తొలిసారి అడుగుపెట్టారు. కొత్త జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, పూర్వపు అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ నుంచీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత పూజలు చేసి, తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పూల నాగరాజు, శ్రీధర్ చౌదరికి జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శ్రేణులు బొకేలు, శాలువాలతో అభినందనలు తెలిపారు.అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ రాష్ట మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు కొత్త సారధులకు అభినందనలు తెలిపారు. పూల నాగరాజు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. అందుకు స్థలం కేటాయించాలన్న కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు స్పష్టం చేశారు. దీనిపై తొలి సంతకం చేసినట్లు కొత్త అధ్యక్షుడు వివరించారు.

## సమన్వయ లోపం వల్లే దుర్గ గుడిలో ఘటన



**అమరావతి, డిసెంబర్ 30:** విజయవాడలోని దుర్గగుడిలో కరెంట్ సరఫరా అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి గొట్టి పాటి రవికుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. దుర్గ గుడిలో15 నిమిషాల పాటు కరెంట్ నిలిచిపోవడంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించానని చెప్పారు. ఈ అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో మాట్లాడినట్లు వివరించారు. కరెంట్ నిలిచిపోవడంపై ఆ రోజే అధికారులను మందలించినట్లు పేర్కొన్నారు.అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించానని తెలిపారు. ఈ ఘటనలో తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పునరుద్ఘాటించారు.ఇంతకీ ఏం జరిగిందంటే.దుర్గ గుడి దేవస్థానం రూ. 3.08 కోట్ల విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. బిల్లులు చెల్లించాలంటూ దేవస్థానం ఉన్నతాధికారుల దృష్టికి విద్యుత్ శాఖ సిబ్బంది తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 27వ తేదీ శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ దేవాలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతోపాటు అమ్మవారికి నైవైద్యం సమర్పించే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. దీంతో భక్తులతోపాటు ఆలయం సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆలయ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని విద్యుత్, దేవాదాయ శాఖ మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. మరోవైపు దుర్గ గుడిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై కొందరు రాజకీయం చేసేందుకు యత్నించారు. దాంతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌పై విధంగా స్పందించారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై రిజర్వే షన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

## వాటి కోసం ఒక యుద్ధమే చేశాం: సీపీ రాజశేఖర్ బాబు




**విజయవాడ, డిసెంబర్ 30:** వచ్చే యేడాది లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికను సిద్ధం చేశామని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు వెల్లడించారు. మంగళవారం విజయవాడ సిటీ కమిషనరేట్‌లో 2025 ఏడాదిలో జరిగిన నేరాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ ఏడాది పోలీసు పరంగా ప్రజలకు అనేక సేవలు అందించామని చెప్పారు. 2024లో 11,937 నేరాలు నమోదు అయితే.. 2025లో 9,503 నేరాలు జరిగాయని.. అంటే గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 21శాతం క్రైం తగ్గించామన్నారు. ఈ ఏడాది అంటే.. 2025 తమకు చాలా ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. సీసీ టీవీల ఏర్పాటు కోసం ఒక యుద్ధమే చేశామని తెలిపారుఎవిడెన్స్ బేస్ పోలీసింగ్.సురక్ష పేరు పెట్టి ఒకే సారి వెయ్యి కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆ తరువాత అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చామని వివరించారు. ఎవిడెన్స్ బేస్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా పది వేల సీసీ కెమెరాలు పబ్లిక్ ప్లేస్‌ల్లో పెట్టడం ఒక రికార్డు అన్నారు. అందుకు సహకరించిన సురక్ష సభ్యులు, ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆలయాలు, ప్రార్ధనా మందిరాల్లో సైతం కెమెరాలు పెట్టామన్నారు.అస్త్రం ద్వారా ట్రాఫిక్.గంజాయ, మత్తు పదార్థాల అక్రమ రవాణాను నియంత్రించామని స్పష్టం చేశారు. అస్త్రం ద్వారా ట్రాఫిక్‌ను పూర్తిగా కంట్రోల్ చేశామన్నారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామన్నారు. విజయవాడ చరిత్రలో ఎప్పుడూ క్రైం తగ్గదని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది.. చాలా విభాగాల్లో క్రైం రేట్‌ను తగ్గించామన్నారు. నార్కోటిక్, ఎకనామిక్ అఫెన్స్ కేసులు మాత్రమే ఈసారి పెరిగాయని తెలిపారు. వచ్చే యేడాది కూడా వీటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ పనితీరుకు నిదర్శనం.సైబర్ క్రైం తగ్గినా... నగదు నష్టం ఎక్కువగానే ఉందన్నారు. వివిధ రకాల దొంగతనాల్లో మర్డర్ గెయిన్ ఒకటి పెరిగిందని వివరించారు. మిగిలిన వాటిలో కేసులు సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రికవరీల్లో కూడా 80.70 శాతం ఉండటం ఒక రికార్డు.. 2024 లో 52 శాతం మాత్రమే రికవరీ ఉందన్నారు. కన్వెన్షన్ కూడా చాలా మందికి పడటం తమ పోలీసు పని తీరుకు నిదర్శనమని తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇరవై శాతం తగ్గాయని చెప్పారు.రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుంది వారే.హెల్మెట్, సీటు బెల్ట్ పై అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. వచ్చే ఏడాది ఈ ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గించేలా చర్యలు చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో టూ వీలర్ల వాళ్లే అధికంగా మరణిస్తున్నారని వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ వాడాలంటూ ప్రజలకు ఆయన సూచించారు.ఎన్టీఆర్ జిల్లా పోలీసుల గొప్ప తనం.హిట్ అండ్ రన్ కేసులు 328 ఉంటే... 238 మందికి న్యాయం చేసేలా చర్యలు తీసుకన్నామన్నారు. దేశంలోనే ఇది మూడో స్థానంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ గొప్పత నంగా భావిస్తున్నామని తెలిపారు. సైబర్ క్రైం లో రూ. 9.54 కోట్లు సీజ్ చేశామని వివరించారు. నార్కోటిక్ కేసుల్లో పిట్ యన్డీపీఎస్ కింద 22 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాష్టంలో రిగా మనమే ఈ సెక్షన్ కింద కేసు పెట్టామని గుర్తు చేశారు.

## ఇలా చేస్తే మీ పార్టీ సమాధే
## జగన్‌పై మంత్రి కొల్లు ఫైర్



**ప్రకాశం, డిసెంబర్ 30:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం , ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని మండిపడ్డారు.రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు.స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామని.... లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం
## వారికి ఉచిత స్పర్శదర్శనం



**నంద్యాల, డిసెంబరు 30:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ పాలక మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనులకు ఉచితంగా స్పర్శ దర్శనం అందించే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక దర్శనంలో భాగంగా సుమారు 100 మంది చెంచు గిరిజనులు మల్లికార్జునస్వామిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా చెంచు గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీశైలం అరణ్య ప్రాంతంలో నివసించే చెంచులు ఆదికాలం నుంచి ఈ క్షేత్రానికి సంరక్షకులుగా, సేవకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. వారి సంప్రదాయాలు, ఆచారాలకు గౌరవంగా ఆలయ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకోవడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు మాట్లాడారు. చెంచు గిరిజనులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఒకరోజు వారికి ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఇటీవల నిర్వహి ంచిన ఆలయ మొదటి పాలక మండలి సమావే శంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో చెంచు గిరిజనులు ఈ అవకాశాన్ని దేవుడి వరంగా భావిస్తూ, దేవస్థానం పాలకుల కు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇంతకాలంగా ఉన్న కోరిక నెరవేరిందని భావోద్వేగంగా స్పందించారు. శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలో చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం కావడం ఒక చారిత్రక నిర్ణయంగా నిలిచింది. ఇది సంప్రదాయానికి, సమానత్వానికి, గిరిజన సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో ఆలయ పాలక మండలి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## అజ్ఞాతంలో వల్లభనేని
## వంశీ పోలీసుల గాలింపు



**కృష్ణా, డిసెంబరు 30 :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్ మరోసారి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. 2024 జూన్ 7వ తేదీన సునీల్ అనే వ్యక్తిపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా వంశీ ఉన్న విషయం తెలసిందే. ఈ క్రమంలో ఆయనపై మరింత తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. ఈ నెల 17వ తేదీన మాచవరం పోలీసులు వల్లభనేని వంశీపై హత్యాయత్నం కేసును నమోదు చేశారు.సునీల్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి మొదటి నుంచే వంశీ పాత్రపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో కీలక ఆధారాలు లభించడంతో, హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు మాచవరం పోలీసులు వెల్లడించారు. ఈ కేసు నమోదు తర్వాత నుంచి వల్లభనేని వంశీ పోలీసుల అందుబాటులోకి రాలేదు. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు. వంశీపై కేసు నమోదు కావడం, వెంటనే ఆయన కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను పెంచుతోంది. గతంలోనూ వివాదాస్పద అంశాల్లో ఆయన పేరు వినిపించిన నేపథ్యంలో ఈ తాజా పరిణామం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.ఇదిలా ఉంటే.. గతంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వంశీ, వైసీపీ కీలక నేతలు దాడి చేశారు. ఈ కేసులో సత్యవర్ధన్ ప్రధాన సాక్షిగా ఉన్నారు. ఈ కేసు బయటకు రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులోనే ఆయన జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదల అయ్యారు.మాచవరం పోలీసులు వంశీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆయనకు సంబంధించిన సన్నిహితులు, అనుచరులపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వంశీ దేశంలోనే ఉన్నారా లేక ఇతర ప్రాంతాలకు వెళ్లారా అనే అంశంపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు ఎంతటి రాజకీయ నేపథ్యం కలిగి ఉన్నా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు.

## దేశంలోనే చంద్రబాబుది ప్రత్యేక స్థానం: ఎంపీ కేశినేని



**విజయవాడ, డిసెంబర్ 30:** సీఎం చంద్రబాబు నాయుడు చరిత్ర రాయాలంటే ఎన్ని పేజీలు అయినా సరిపోవని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు పేరుతో బాయన శేఖర్ బాబు రాసిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసేలా రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. సీఎంగా 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కూడా ఆయన పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు ప్రస్తావన లేకుండా చరిత్ర లేదన్నారు. ఎంత కోపం ఉన్నా.. ఎంత పని ఒత్తిడి ఉన్నా.. ముఖంలో కనిపించకుండా పని చేసే ఏకైక నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు జీవితమే పెద్ద చరిత్ర అని.. దేశంలోనే ఆయనది ప్రత్యేక స్థానమని చెప్పుకొచ్చారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని అనేక మంది ప్రధానులు కలలుగంటున్నారని.. చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి చూపిం చారని తెలిపారు.చంద్రబాబు ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేడు కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం కూడా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమం ముందుకు వెళ్లాలన్నా చంద్రబాబు వల్లే సాధ్యమని వెల్లడించారు. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయిన ఏపీని అన్ని విధాలా గాడి లోపెట్టిన దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. ఆయన బాట లో ఆయనతో కలిసి తామంతా పని చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు గురించి అందరూ తెలుసుకునేలా పుస్తకం రాసిన శేఖర్ ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## న్యూఇయర్ హద్దు దాటితే కఠిన చర్యలు




**విశాఖపట్నం, డిసెంబరు 30 :** నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పలు కఠిన ఆంక్షలను విధించింది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చినప్పటికీ, రాత్రి 12 గంటల వరకు మాత్రమే కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని విశాఖపట్నం సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెూటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బుల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు, అసాంఘిక చర్యలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు పాల్గొన్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోమని స్పష్టం చేశారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరమంతా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో డ్రంకెట్కన్‌డ్రైవ్ పరీక్షలు, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తామని వెల్లడించారు. అతిగా మద్యం సేవించి వాహనం నడిపితే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బైక్ సైలెన్సర్లతో హడావుడి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని వెంటనే అరెస్టు చేస్తామని తెలిపారు. అలాగే ఈ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలోని ఫ్లైఓవర్లను డిసెంబర్ 31వ తేదీ రాత్రి మూసివేస్తామని ప్రకటించారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు.నగర భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని.. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిక్షణం మానిటరింగ్ కొనసాగిస్తామని వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించినా లేదా వాటి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడినా అరెస్టులు తప్పవని హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ చర్యలు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు సాధ్యమవుతాయని తెలిపారు. నూతన సంవత్సరంలో " అనే ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వేడుకల పేరుతో ప్రాణాలకు ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విశాఖపట్నం సీపీ శంఖాబ్రత బాగ్చి కోరారు.

# ఏం డౌట్ వద్దు మళ్లీ వచ్చేది డీఎంకే పాలనే



**చెన్నై:** వచ్చే యేడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘనవిజయం సాధిస్తుందని, అదే సమయంలో రెండోమారు అధికారంలోకి రానున్న ద్రావిడ తరహా పాలన మహిళాభ్యుదయానికే అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్) పేర్కొన్నారు. తిరుప్పూరు జిల్లా పల్లడం మైదానంలో 'వెల్లుమ్ తమిళగ పెణ్‌గళ్' పేరుతో డీఎంకే మహిళా విభాగం పడమటి మం డల మహానాడు ఆ విభాగం అధ్యక్షురాలు, ఎంపీ కనిమొళి అధ్యక్షతన జరిగింది. ఈ మహానాడులో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ ఈ మహానాడుకు హాజరైన మహిళలను చూస్తూంటే మరోమారు డీఎంకేకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారనే భావన తనకు కలుగుతోందన్నారు. మహానాడును ఇంత గొప్పగా ఏర్పాట్లు చేపట్టిన తన సోదరి కనిమొళి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. రానున్నది మహిళా సంక్షేమ పాలన కనుకనే ప్రస్తుతం డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో తయారీ చేసే బాధ్యత కూడా కనిమొళికి అప్పగించానని తెలిపారు. రాష్ట్రంలో పెరియార్, అన్నాదురై వంటి మహాపురుషులు మహిళాభ్యుదయం కోసమే తీవ్రంగా పాటుపడ్డారని గుర్తు చేశారు. డీఎంకేకు ముందున్న జస్టిస్ పార్టీ తొలి సమావేశం 1914లో జరిగిందని, ఆ సమావేశంలో తొలిసారిగా ఓ మహిళ పాల్గొందని, ఆమే పేరే అలమేలు మంగతాయరమ్మాళ్ అని స్టాలిన్ తెలి పారు. 1949లో డీఎంకే ఆవిర్భావంలో సత్యవాణి ముత్తు వంటి మహిళా ప్రముఖులు కీలక పాత్ర పోషించారన్నారు. 1956లో అన్నాదురై పార్టీలో మహిళలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారని, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఆ విభాగానికి మరింత జవసత్వాలు కలిగించారని, అప్పటి నుండి డీఎంకేలో ఈ మహిళా విభాగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చదువులకు దూరంగా వంటింటికే పరిమితమైన మహిళలకు విముక్తి కలిగించింది డీఎంకే మాత్రమేనని, ప్రస్తుతం అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం మహిళలకు అమ లు చేస్తున్న పథకాలతో వారిలో ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కూడా తమ పార్టీకే దక్కుతుందన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ పాలకులు ఎల్లప్పుడూ మహిళా వ్యతిరేక ధోరణినే ప్రదర్శిస్తుంటారని, ఆ కారణంగా పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు అమలుకు నోచుకోకుం డా అణచివేసిందని స్టాలిన్ ఆరోపించారు. ఈ మహానాడులో మంత్రులు దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, సామినాథన్, ముత్తుసామి, కయల్‌విళి సెల్వరాజ్, ఎంపీలు తిరుచ్చి శివా, ఎ.రాజా, అందియూరు సెల్వరాజ్, మాజీ మంత్రి పొన్ముడి, సెంథిల్‌బాలాజీ, పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ఆర్ఎస్ భారతి, మహిళా విభాగం కార్యదర్శి హెలెన్ డేవిడ్‌సన్ తదితరులు పాల్గొన్నారు. కోయంబత్తూరు, తిరుప్పూరు, ఈరోడ్, నామక్కల్, కరూర్, నీలగిరి జిల్లాలకు చెందిన 35 నియోజకవర్గాల పరిధిలోని డీఎంకే మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు వేలాదిమంది ఈ మహానాడులో పాల్గొన్నారు.

# బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్ ఎటాక్



**బంగాల్ :** బంగాల్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. బీజేపీ నేతలను మహాభారతంలోని దుర్యోధన, దుశ్శాసన లాంటి పౌరాణిక పాత్రలతో పోల్చారు. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు చేయడానికి తృణమూల్ ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్?లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. బంకురా జిల్లాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ, అమిత్ షా నిప్పులు చెరిగారు. "శ"కుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బంగాల్?కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుశాసన, దుర్యోధనలు ఇద్దరు కనిపిస్తారు. ఈరోజు వచ్చి మమతా బెనర్జీ భూమి ఇవ్వట్లేదని వారు చెబుతున్నారు. మరి పెట్రాపోల్?, అండాల్‌కు భూమిని ఎవరు ఇచ్చారు 14 ఏళ్ల క్రితం ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకోండి. ఈ సమయంలో బంకురాలో ఎంతో అభివృద్ధి జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించాం. ఇంకా కేవలం బంగాల్ నుంచే ఆక్రమణదారులు వస్తున్నారని అన్నారు. మరి అదే నిజమైతే పహల్గాంలో దాడులు చేసింది మీరేనా దిల్లీ ఉగ్రదాడి వెనుక ఎవరు ఉన్నారు."మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి'ఎస్ఐఆర్ వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు'"ఏఐ ఆధారంగా చేస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ ఒక పెద్ద మోసం. ఓటర్ జాబితాలో నుంచి నిజమైన ఒక్క ఓటర్?ను తొలగించినా ఎన్నికల సంఘాన్ని ముట్టడిస్తాం. ఎస్ఐఆర్ వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు. పత్రాలు వెరిఫికేషన్ పేరిట వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇలాంటి వేధింపులను బంగాల్ ప్రజలు సహించరు. బంగాల్?లో అధికారంలో వచ్చేందుకు బీజేపీని ప్రజలు అనుమతించరు. ఎన్నికల సమయంలో వారు బంగారు బంగాల్? చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇతర రాష్ట్రాల్లో బంగాలీ మాట్లాడుతుంటే దాడులు చేస్తున్నారు." అని మమతా బెనర్జీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా భయానికి, అవినీతికి పశ్చిమ బెంగాల్ గుర్తింపుగా మారిందన్న అమిత్‌షా వ్యాఖ్యలను మమతా తప్పుబట్టారు. 14 ఏళ్లలో బంగాల్‌లో నీటి సంక్షోభాన్ని పరిష్కారం చూపడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. 2026 ఎన్నికల్లో గెలిచి బంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై అధికార టీఎంసీ తీవ్రంగా మండిపడింది. మూడింట రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తామని నిరాధార ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కనీసం 50 సీట్ల మార్కును సైతం దాటదని టీఎంసీ సీనియర్ నేత బ్రత్య బసు జోస్యం చెప్పారు. షా పర్యటకుడిలా బంగాలకు వస్తూనే ఉంటారని, ఇలాంటి పర్యటనల వల్ల ఎలాంటి లాభం లేదని తెలిపారు. అంతకుముందు కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించిన షా, మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని దుయ్యబట్టారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అభిప్రాయపడ్డారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని, అక్రమ వలసదారులను బంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

# 2026 బంగ్లాదేశ్ ఎన్నికలు భారత్‌కు ఎందుకు అత్యంత కీలకం



**బంగ్లాదేశ్ :** అల్లర్లు, హత్యలు, ఆందోళనలతో అట్టుడుకున్న బంగ్లాదేశ్‌లో 2026 ఫిబ్రవరిలో పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికలు దక్షిణాసియాకే కాకుండా సరిహద్దు దేశం భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకం. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో భారత వ్యతిరేక శక్తులు పెట్రేగిపోతున్న వేళ ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మళ్లీ పునరావృతం చేస్తాయా బీఎన్‌పీ అగ్రనేత తారిక్ రెహమాన్ రాక భారత్‌కు ప్రయోజనమా లేక తారిక్ తల్లి ప్రధానిగా ఉన్నప్పటి వైరం పునరావృతం అవుతుందా ఇన్నాళ్లు సరిహద్దులో వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికల తర్వాత పక్కలో బల్లెంలా తయారవడానికి అవకాశాలు ఏ మేరకు ఉన్నాయి ఈ ఎన్నికలు ఎలా జరగాలని భారత్ కోరుకుంటోంది ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఎన్నికలు జరిగితే జరిగే పరిణామాలు ఏంటి భారత్‌కు జరిగే నష్టమేంటిగత 15 ఏళ్లపాటు అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, ఆమె పార్టీ అవామీ లీగ్‌ను ఎన్నికలకు దూరం చేయడం, ఇదే సమయంలో, 17 ఏళ్ల సుదీర్ఘ ప్రవాసం తర్వాత బీఎన్‌పీ అగ్రనేత తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్‌కు రావడం, మరోవైపు ఆ దేశంలో హిందువులు సహా మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తం కావడం, ఢాకాలో భారత వ్యతిరేక శక్తులు రెచ్చిపోతుండటం, ఇదే సమయంలో ఇండియాపై అవాకుచవాకులు పేలడం, ఇన్ని పరిణామాల నేపథ్యంలో మరో రెండు నెలల్లో జరగనున్న బంగ్లాదేశ్ ఎన్నికలు భారత్ కోణంలో ప్రాధాన్యతను సంతరించుకున్నా యి. భారత్ భయం ఇదే2026 ఎన్నికల్లో బంగ్లాదేశ్‌లో ఎవరు గెలుస్తారన్న దానికంటే, ఎలా విజయం సాధిస్తారనే అంశాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఒకవేళ ప్రజల మద్దతు ఉన్న పార్టీని పక్కన పెట్టి, వివాదాస్పదంగా ఎన్నికలు జరిగితే, కొత్త ప్రభుత్వానికి ప్రజల్లో పూర్తిస్థాయి మద్దతు ఉండదు. అటువంటి బలహీనమైన ప్రభుత్వం ప్రజా నిరసనలకు, మిలిటరీ జోక్యానికి లేదా చైనా వంటి ఇతర దేశాల ఒత్తిడికి తలొగ్గే అవకాశం ఉంటుందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాజకీయ అస్థిరతను ఆసరాగా చేసుకుని ఇస్లామిక్ అతివాద శక్తులు బలపడే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే జరిగితే సరిహద్దు భద్రతపై దీని ప్రభావం తప్పకుండా ఉంటుంది. ఈ అంశాలు మన దేశ భద్రతా ప్రయోజనాలకు నేరుగా ముప్పుగా మారే అవకాశముందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రశాంత ఎన్నికలే భారత్ ఆకాంక్ష బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తాజా పరిణామాలపై భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి రావడంపై భారత్ నిర్దిష్టమైన వైఖరిని కలిగి ఉంది. బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలకు తమ మద్దతు ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేసింది. ఆ దేశంలో ఎన్నికల పరిణామాలను తాము ఇదే దృక్పథంతో చూస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు వంటి మైనారిటీలపై అతివాద శక్తులు దాడి చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. యూనస్ తాత్కాలిక ప్రభుత్వంలో మైనారిటీలపై 2,900కు పైగా దాడులు, హత్యలు, భూముల ఆక్రమణలు వంటి దుశ్చర్యలు జరిగాయని పేర్కొంది. ఇలాంటి ఘటనలను మీడియా అతిశయోక్తులుగా గానీ, సాధారణ రాజకీయ హింసగా గానీ కొట్టిపారేయలేమని అభిప్రాయపడింది.

# దేశ రాజధాని గగనతలంపై సుదర్శన చక్ర



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో భద్రతకు సంబంధించి కేంద్రంలోని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.5,181 కోట్లతో స్వదేశీ సమీకృత గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థ ను కొనుగోలు చేయడానికి అనుమతించినట్టు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఈ మేరకు జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 'సుదర్శన చక్ర' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలోని ముఖ్యమైన వీఐపీ-89 జోన్‌లో ఈ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్టు ఆ కథనం తెలిపింది. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ దేశ రాజధాని చుట్టూ 30 కి.మీ. పరిధిలోని గగనతలంలో ఎటువంటి ముప్పునైనా నిరోధించగలదని సదరు వర్గాలు తెలిపాయి. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ల వంటి ఆయుధాల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో మోదీ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసేలా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధాలను కొనుగోలుచేయడానికి రక్షణ శాఖ సోమవారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ గగనతల రక్షణ వ్యవస్థ కొనుగోలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది ఆగస్టు 15 ప్రసంగంలో గగనతల రక్షణ వ్యవస్థ గురించి ప్రకటించారు. 'సుదర్శన్ చక్ర' పేరుతో కీలక ప్రాంతాలను వైమానిక దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల కవచం, ప్రతిదాడి వ్యవస్థలను మోహరించనున్నట్లు తెలిపారు. దేశంలోని వ్యూహాత్మక, పౌర, జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల భద్రతే దీని లక్ష్యం. ఇందులో భాగంగా శత్రువులు ప్రయోగించే క్షిపణులు, యుద్ధ విమానాలను ముందుగానే గుర్తించి, కూల్చివేసే వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. అలాగే, సైబర్ దాడులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ఈ వ్యవస్థలో అనుసంధానిస్తారు. డీఆర్డీవో, సైన్యం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రం ఇప్పటికే సన్నాహకాలు ప్రారంభించింది. ఢిల్లీలో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత గగనతల భద్రతను పటిష్టం చేయాలని భారత్ నిర్ణయించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దాయాది రగిలిపోయింది. సరిహద్దుల్లోని భారత సైనిక, వైమానిక స్థావరాలపై దాడులకు ప్రయత్నించగా.. వాటిని సైన్యం సమర్థవంతంగా అడ్డుకుంది. ఎస్-400 వంటి గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ వినియోగించింది. అంతేకాదు, పాక్‌పై ఎదురుదాడి చేసి, దాని మౌలిక వసతులు, సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. పాక్ నూర్ ఖాన్ ఎయిర్ బేస్ సహా కీలకమైన వ్యవస్థలను ధ్వంసం చేసింది.

# ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం




**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ చీఫ్ ఖలీదా జియా మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఖలీదా జియా మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఖలీదా జియా లేనిలోటును ధైర్యంతో అధిగమించే శక్తిసామర్థ్యాలను ఆమె కుటుంబానికి ఇవ్వాలని ఎక్స్ వేదికగా ప్రధాని దేవున్ని ప్రార్థించారు. బంగ్లా తొలి మహిళా ప్రధాని తన మాతృభూమి అభివృద్ధి కోసం, భారత్- బంగ్లా మధ్య సంబంధాల కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2015లో ఖలీదా జియాను కలిసిన నాటి ఫొటోలను మోదీ ట్వీట్?కు జత చేశారు."ఖలీదా జియా మృతి చెందారని తెలిసి నేను చాలా బాధపడ్డాను. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలందరికీ మా ప్రగాఢ సానుభూతి. ఈ నష్టాన్ని భరించే శక్తిని దేవుడు ఆమె కుటుంబానికి ప్రసాదించాలని కోరుకు ంటున్నా. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆ దేశ అభివృద్ధికి, రెండు దేశాల సంబంధాల బలోపేతానికి ఆమె చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. 2015లో ఢాకాలో ఆమెతో జరిగిన ఆత్మీయ సమావేశం ఇప్పటికీ గుర్తుంది. ఆమె దూరదృష్టి, వారసత్వం రెండు దేశాల సంబంధాలకు భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నాం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి"

# లోయలో పడిన బస్సు- ఏడుగురు మృతి



**ఉత్తరాఖండ్ :** ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భికియాసైన్-వినాయక్ రోడ్డులో ద్వారహత్ నుంచి రామ్‌నగర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు అక్కడిక్కడే మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఘటనాస్థలిలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్, కండక్టర్ సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం సమయంలో బస్సులో మొత్తం 19 మంది ప్రయాణికులు ఉన్నారు. మరణించిన వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. దాదాపు 12 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ దామీ సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందించారు. ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు."భికియాసైన్ నుంచి అల్మోరాలోని రామ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురికావడం విచారకరం. గాయపడిన క్షతగాత్రులను జిల్లా యంత్రాంగం సమీపంలోని ఆస్పత్రులకు తరలించింది. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించారు. ప్రమాదం గురించి, సహాయక చర్యలు గురించి నేను అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను"

# బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తి హత్య కాల్చి చంపిన సహోద్యోగి



**బంగ్లాదేశ్ :** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. తాజాగా మరో హిందూ వ్యక్తి హత్యకు గురయ్యాడు. మైమెన్‌సింగ్ జిల్లాలోని ఓ వస్త్ర కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న హిందూ కార్మికుడిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఈ ఘటన సోమవారం సాయంత్రం 6:45 గంటల సమయంలో మెహ్రాబారి ప్రాంతంలో ఉన్న లాబిబ్ గ్రూప్ ఫ్యాక్టరీ అయిన సుల్తానా స్వెటర్స్ లిమిటెడ్‌లో చోటు చేసుకుంది. బాధితుడిని ఫ్యాక్టరీలో అన్సార్ సభ్యుడిగా పనిచేస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)గా గుర్తించారు. నిందితుడు నోమన్ మియా (29) కూడా అదే యూనిట్‌లో అన్సార్ సభ్యుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భద్రతా విధుల్లో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తూ ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బుల్లెట్ గాయమైన బజేంద్రను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం రెండు వారాల్లో ఇది మూడో ఘటన కావడం గమనార్హం. డిసెంబర్ 18న భాలుకాలో హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్‌ను ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే. అంతకుముందు, ఓ హిందూ వ్యక్తి కూడా హత్యకు గురయ్యాడు. దాడులతో బంగ్లాదేశ్‌లోని హిందువుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# బడ్జెట్‌లోపే తేల్చాలి సీఎం మార్పుపై కర్ణాటక మంత్రి

**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు అంశంపై ఆ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర మంగళవారంనాడు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నాయకత్వం అంశంపై పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా వచ్చే ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సన్నాహకాలకు ముందే ఆ పని చేయాలని అన్నారు. నాయకత్వాన్ని మార్చాలా వద్దా అనేది కాంగ్రెస్ అధిష్టానమే నిర్ణయిస్తుందని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 'ఫిబ్రవరిలో బడ్జెట్ ప్రిపరేషన్ మొదలవుతుంది. అందుకు సుమారు నెలరోజులు పడుతుంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బడ్జెట్ రూపకల్పన అనేది ఉంటుంది. ఒకవేళ నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవాలనుకుంటే బడ్జెట్‌కు ముందే నిర్ణయం తీసుకోవాల్సి ఉటుంది' అని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కొందరు సీఎంగా పరమేశ్వరకు పగ్గాలు అప్పగించాలని డిమాండ్ చేయడంపై అడిగినప్పుడు, తనపై అభిమానంతోనే అలా అని ఉండవచ్చని, వాళ్లను అలా మాట్లాడవద్దని తానెలా చెప్పగలనని పరమేశ్వర ప్రశ్నించారు. ఎవరిని సీఎం చేయాలి? ఎప్పుడు చేయాలి? నాయకత్వం మార్పు చేపట్టాలా? వద్దా? అనే అంశాలన్నీ పార్టీ అధిష్టానమే నిర్ణయిస్తుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన పరమేశ్వర గత నెలలో తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానని చెప్పారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను సీఎం చేయాలని కర్ణాటక కాంగ్రెస్‌లో ఒక వర్గం డిమాండ్ చేస్తోంది. ఆ డిమాండ్‌ను అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటే పార్టీ సీనియర్ దళిత నేతల్లో పరమేశ్వర కూడా ఉన్నారు.

# రైతులకు కలిసి రాని కాలం



పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్ఠంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్ఠంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

### ఏ పంట పండించినా అందని గిట్టుబాటు

### రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన

**అమరావతి,డిసెంబర్30:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండించినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్-ఆంధ్రా ఫుడ్-గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది. డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్పిడి పాటించాలని చెప్తున్నారు. అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా॥స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేదు. ల్గ÷తు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఏ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ



ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయటపెట్టలేదు. సహకార రంగంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి. నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ చేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

# రిజర్వేషన్ల సాధనకు పోరాటమే ఆయుధం

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మొత్తం 40 శాతం మంది బీసీలు సర్పంచులుగా గెలిచారు. జనరల్ కేటగిరీలో దాదాపు 51శాతం మంది బీసీలు సర్పంచులుగా గెలిచారు. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జనరల్ కేటగిరిలో 40శాతం మంది బీసీలు గెలిచారు. 2025 పంచాయతీ ఎన్నికలలో 10శాతం ఎక్కువగా బీసీ అభ్యర్థులు గెలిచారు. ఇది రాష్ట్రంలో బీసీలలో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి నిదర్శనం.స్వతంత్ర భారతదేశంలో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కానీ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కానీ ఈ మాత్రమైనా లభించాయంటే అది సుదీర్ఘ ఉద్యమాల ఫలితమే. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు 1992లో ప్రారంభమయ్యాయి. నాడు పీవీ నరసింహారావు ప్రభుత్వం ఉంది. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 243 ఆర్టికల్ చేరుస్తూ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఇచ్చింది. దీంతో తొలిసారి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు మొదలయ్యాయి. 2005లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ కేంద్ర విద్యా సంస్థల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించారు.అయితే అనంతరామన్ కమిషన్ నివేదిక ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు 25శాతం రిజర్వేషన్లు 1972లో అమలు చేశారు. 1986లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మురళీధర్‌రావు కమిషన్ నివేదిక




ఆధారంగా బీసీలకు 44శాతానికి రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేశారు. అగ్రవర్ణాలు హైకోర్టుకు వెళ్లి ఆ రిజర్వేషన్లను కొట్టివేయించారు. 2007లో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం బీసీ%-%ఈ కేటగిరీ కింద ముస్లింలలో వెనుకబడిన వర్గాలకు 4శాతం రిజర్వేషన్లను అమలు చేశారు. దీనిని కూడా హైకోర్టు కొట్టివేసింది. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి ఈ రిజర్వేషన్లు అమలయ్యేట్టు స్టేను తీసుకొచ్చింది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు మొత్తం 29శాతం విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఈ రిజర్వేషన్లే కొనసాగుతున్నాయి. బీసీల జనాభా పెరుగుతున్నా, వారికి రావలసిన న్యాయమైన రిజర్వేషన్లు నేటికీ అందడం లేదు.త్వరలో జరగనున్న దేశ జనాభా లెక్కలలో బీసీల కులగణన చేస్తామని తప్పని పరిస్థితుల్లో కేంద్రం ప్రకటించింది. దీంతో స్వతంత్ర భారతదేశంలో మొట్ట మొదటిసారిగా అధికారికంగా బీసీల కులగణన జరగబోతుంది. ఇది ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, బీసీ సంఘాల విజయం. ఈ లెక్కల తర్వాత దేశంలోని బీసీ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా విషయాలలో స్పష్టత రాబోతుంది. ఇది బీసీ ఉద్యమాలకు ఒక స్పష్టమైన పోరాట రూపాన్ని చూపుతుంది. ఇక, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ప్రధాని మోదీ దగ్గరికి తీసుకువెళ్లాలి. రాహుల్‌గాంధీ ద్వారా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువచ్చేలా, న్యాయ రక్షణ కోసం 9వ షెడ్యూల్లో చేర్చేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి.చట్టసభలలో బీసీలకు ప్రాతినిధ్యం సాధించడమే బీసీ సంఘాల అంతిమ లక్ష్యం. ఇది నిరంతర రాజకీయ చైతన్యంతో మాత్రమే సాధ్యమవుతుంది. దేశంలోని బీసీ రిజర్వేషన్ల సాధన గత చరిత్ర కూడా ఇదే చెబుతోంది. ఈ దిశగా ఉద్యమాలను రూపొందించాల్సిన బాధ్యత బీసీ విద్యార్థి, కుల సంఘాలు, మేధావులపై ఉంది. బీసీ ఉద్యమాలకు మద్దతుగా మిగతా సామాజిక వర్గాలలోని ప్రజాస్వామికవాదులను అందరినీ కలుపుకొని ముందుకు పోవాలి. బలమైన ఉద్యమాన్ని నిర్మించి పార్లమెంటును, సుప్రీంకోర్టును సామాజిక న్యాయం వైపు అడుగులు వేసేలా చేయాలి

– మాసంపల్లి అరుణ్‌కుమార్

# శ్రేయస్ అయ్యర్ రీ-ఎంట్రీకి బ్రేకులు!




టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అభిమానులకు ఇది మింగుడుపడని వార్త. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడిన అయ్యర్, త్వరలోనే జట్టులోకి వస్తాడని అందరూ ఆశించారు. కానీ అతని కోలుకునే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉండటం కష్టమేనని తెలుస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం అతని ఫిట్‌నెస్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం బెంగళూరులో శిక్షణ పొందుతున్న శ్రేయస్ అయ్యర్, నెట్స్‌లో బాగానే బ్యాటింగ్ చేస్తున్నాడు. కానీ ఆస్ట్రేలియాలో తగిలిన గాయం కారణంగా అతని శరీర బరువు దాదాపు 6 కిలోలు తగ్గిపోయింది. బరువు మళ్ళీ పెరుగుతున్నప్పటికీ అతని శరీరంలో కండరాల సాంద్రత తగ్గిపోయిందని వైద్యులు గుర్తించారు. దీనివల్ల అతని శారీరక బలంపై ప్రభావం పడిందని, పూర్తి స్థాయిలో కోలుకోకుండా మైదానంలోకి దింపడం రిస్క్ అని బీసీసీఐ భావిస్తోంది. అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో అత్యంత కీలక ఆటగాడు కావడంతో, అతని విషయంలో తొందరపడకూడదని బోర్డు నిర్ణయించుకుంది. ఫిట్‌నెస్ నిరూపించుకోవడానికి శ్రేయస్ అయ్యర్ ముంబై తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 3, 6 తేదీల్లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో అతను ఆడతాడని అందరూ భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ టోర్నీలో పాల్గొనే అవకాశం లేదని సమాచారం. జనవరి 9 నాటికి అతనికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లభించే అవకాశం ఉంది, అయితే ఇది న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి కేవలం రెండు రోజుల ముందు మాత్రమే కావడం గమనార్హం. మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లోకి తీసుకోవడం సెలెక్టర్లకు సవాలుగా మారింది. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ న్యూజిలాండ్ సిరీస్‌కు దూరం అయితే, నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి రుతురాజ్ గైక్వాడ్ సిద్ధంగా ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికా పై అద్భుతమైన సెంచరీతో రుతురాజ్ అదిరిపోయే ఫామ్‌లో ఉన్నాడు. అయ్యర్ గైర్హాజరీలో రుతురాజ్‌కు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లో ఇప్పటికే పలుమార్లు వెన్ను గాయంతో బాధపడ్డారు. అందుకే ఈసారి మెడికల్ టీమ్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

# టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన షాహీన్ షా అఫ్రిదీ



పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిదీకి ఆస్ట్రేలియా గడ్డపై గట్టి షాక్ తగిలింది. బిగ్ బాష్ లీగ్‌లో మెరుపులు మెరిపిద్దామని వెళ్లిన ఈ స్పీడ్‌స్టర్, అనూహ్యంగా గాయం బారిన పడి టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు అతను ఆస్ట్రేలియాను వీడి స్వదేశానికి బయలుదేరాడు. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ దృష్ట్యా రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు తరపున ఆడుతున్న షాహీన్ అఫ్రిదీకి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయమైంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో 14వ ఓవర్లో అతని కుడి మోకాలికి తీవ్రమైన నొప్పి రావడంతో, అతను మైదానంలోనే కుంటుతూ కనిపించాడు. కనీసం తన ఓవర్‌ను కూడా పూర్తి చేయలేక మధ్యలోనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. మోకాలి గాయం తీవ్రతను గమనించిన పీసీబీ, అతనికి సరైన చికిత్స అందించేందుకు వెంటనే పాకిస్థాన్‌కు తిరిగి రావాలని కోరింది. తన నిష్క్రమణపై షాహీన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "బ్రిస్బేన్ హీట్ టీమ్, ఫ్యాన్స్ చూపించిన ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఊహించని గాయం వల్ల బోర్డు నన్ను వెనక్కి పిలిచింది. త్వరలోనే మళ్ళీ మైదానంలోకి వస్తానని ఆశిస్తున్నాను. అప్పటి వరకు నా టీమ్‌కు బయట నుంచే మద్దతు ఇస్తాను" అని పేర్కొన్నాడు. ఫిబ్రవరిలో జరగబోయే వరల్డ్ కప్ నాటికి షాహీన్ ఫిట్‌నెస్ పాక్ జట్టుకు చాలా కీలకం. అందుకే పీసీబీ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో అతనికి చికిత్స అందించనున్నారు. నిజానికి ఈసారి బిగ్ బాష్ లీగ్ షాహీన్ అఫ్రిదీకి అస్సలు కలిసిరాలేదు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా అతని ఎకానమీ రేటు 11.19గా ఉంది, అంటే బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు. డెబ్యూ మ్యాచ్‌లోనే వరుసగా రెండు బీమర్లు (హై ఫుల్ టాస్) వేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తొలగించారు. ఆరంభంలోనే అపశ్రుతి ఎదురైన షాహీన్, ఇప్పుడు గాయంతో సీజన్ మొత్తానికి దూరం కావడం అతని ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది.

# రో-కో జోడీ తప్పుకోలేదు.. తప్పించారు!

**• మాజీ భారత క్రికెటర్ రాబిన్ ఉతప్ప**

ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. 2024 టీ20 ప్రపంచకప్ అనంతరం టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి కూడా రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో మే నెలలో టెస్ట్ క్రికెట్‌కు ఈ స్టార్ జోడీ ఆకస్మికంగా వీడ్కోలు పలకడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరి నిర్ణయంపై మాజీ భారత క్రికెటర్ రాబిన్ ఉతప్ప తీవ్ర సందేహాలు వ్యక్తం చేయడంతో పాటు, అది సహజమైనది కాదని, నిర్బంధం వల్ల తీసుకున్నదని అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఉతప్ప మాట్లాడుతూ, "ఇది బలవంతంగా చేసిన లొంగుబాటో కాదో నాకు తెలియదు. కానీ ఇది అస్సలు సహజమైన వీడ్కోలులా అనిపించడం లేదు. నిజం ఏమిటో వారు ఇద్దరూ తమ సమయం వచ్చినప్పుడు చెబుతారు అని నేను అనుకుంటున్నాను" అని స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక నిర్ణయానికి గల అసలు కారణం వివరించడం పూర్తిగా వారిద్దరిదే అని ఉతప్ప పేర్కొన్నారు. రోహిత్, విరాట్ల టెస్ట్ రిటైర్మెంట్ చాలా ఆశ్చర్యకరంగా ఉంది. గత ఏడాది ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వారి నిరాశాజనక ప్రదర్శన తర్వాత, టెస్ట్ కెరీర్‌ను కొనసాగించేందుకు ఇద్దరూ చాలా కాలం తర్వాత రంజీ ట్రోఫీలో ఆడారు. అయినప్పటికీ, మే నెలలో వారు రహస్యంగా టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు శుభ్‌మన్ గిల్‌ను కొత్త టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించారు. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ పరుగులు చేయలేకపోయినప్పుడు, అతను ఆరు నెలల విరామం తీసుకుని తన శారీరక దారుఢ్యంపై దృష్టి సారించాలని భావించినట్లు ఉతప్ప గుర్తుచేసుకున్నారు. రోహిత్ త్వరలో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన పునరాగమనం చేస్తాడని తనకు పూర్తి నమ్మకం ఉండేదని, అయితే అనుకున్న విధంగా అది జరగలేదని ఉతప్ప తన అభిప్రాయాన్ని వెల్లడించారు.



## అభిషేక్ శర్మనే టీమిండియా

# ప్లేయర్ ఆఫ్ ది ఇయర్

**• టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**

ఈ ఏడాది భారత క్రికెట్ జట్టుకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్మురేపిన భారత జట్టు.. టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఆసియాకప్ 2025ను భారత్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌ను సమం చేసుకున్న భారత జట్టు.. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ ఓటమి ఈ ఏడాది భారత జట్టుకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్ శర్మలు.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగారు. ఒక్క ఫార్మాట్‌లోనే ఆడినా.. అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అభిషేక్ శర్మ పేరును సూచించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిషేక్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతను టీమిండియా తదుపరి ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడని తెలిపాడు. అభిషేక్ శర్మ వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉందని కూడా చెప్పాడు. 'ఈ ఏడాది భారత క్రికెట్‌లోకి కేవలం అభిషేక్ శర్మ మాత్రమే రాలేదు. భారత క్రికెట్ తుదపరి తరం ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే.. అది కచ్చితంగా అభిషేక్ శర్మనే. అతను ఈ ఏడాది అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తన విధ్వంసంతో భారత జట్టు పవర్ ప్లే బ్యాటింగ్ శైలినే మార్చేసాడు. అతని ప్రదర్శన అసాధారణంగా ఉంది. అతను వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉంది. బహుషా అతను ఈ ఏడాది పురుషుల టీమ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలుస్తాడని నేను భావిస్తున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించిన అభిషేక్ శర్మ.. 21 మ్యాచ్‌ల్లో 42.95 సగటు, 193.46 స్ట్రైక్‌రేట్‌తో 859 పరుగులు చేశాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. భారత గెలిచిన ఆసియా కప్ 2025 జట్టులో కూడా అభిషేక్ శర్మ సభ్యుడిగా ఉన్నాడు. ఈ టోర్నీలో 7 మ్యాచ్‌ల్లో 200 స్ట్రైక్‌రేట్‌తో 214 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ జైత్రయాత్ర..

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన మహిళా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా టీమిండియా డాషింగ్ ఓపెనర్ షెఫాలీ వర్మ తన అద్భుత ఫామ్‌తో ర్యాంకింగ్స్‌లో భారీ జంప్ చేసింది. శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో పరుగుల వరద పారించిన షెఫాలీ, ఇప్పుడు తన తోటి క్రీడాకారిణి స్మృతి మంధాన స్థానానికే ఎసరు పెడుతోంది. శ్రీలంకతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో షెఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లోనే ఆమె ఏకంగా 236 పరుగులు సాధించింది. ఇందులో మూడు వరుస హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. 118 సగటుతో, 185కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన షెఫాలీ, ఈ సిరీస్‌లో 200 పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా నిలిచింది. ఆమె బ్యాట్ నుంచి 36 ఫోర్లు, 5 సిక్సర్లు జాలువారాయి. ఈ నిలకడైన ఆటతీరు ఆమెకు ర్యాంకింగ్స్‌లో పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. తాజా ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ ఏకంగా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 10వ స్థానం నుంచి 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం షెఫాలీ 736 రేటింగ్ పాయింట్లతో ఉండగా, మూడో స్థానంలో ఉన్న స్మృతి మంధాన 767 పాయింట్లతో ఉంది. వీరిద్దరి మధ్య వ్యత్యాసం కేవలం 31 పాయింట్లే. షెఫాలీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే స్మృతిని వెనక్కి నెట్టి టాప్-3లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది. మరోవైపు టాప్-10లో భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. స్మృతి (3), షెఫాలీ (6) తో పాటు జెమీమా రోడ్రిగ్స్ 10వ స్థానంలో నిలిచింది. మహిళల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ బెత్ మూనీ 794 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వెస్టిండీస్ ఆల్ రౌండర్ హేలీ మాథ్యూస్ 774 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 615 పాయింట్లతో 15వ స్థానంలో స్థిరంగా కొనసాగుతోంది. భారత ఓపెనర్లు ఇద్దరూ టాప్-5లో పోటీ పడుతుండటం టీమిండియాకు రాబోయే వరల్డ్ కప్ ముందు శుభపరిణామంగా కనిపిస్తోంది.



# విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ పరాజయాల పరంపర

**• వరుసగా మూడో మ్యాచ్‌లోనూ హైదరాబాద్ ఓటమి**


విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ హైదరాబాద్ ఓటమిపాలైంది. సోమవారం అస్సాంతో హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఈ టోర్నీలో హ్యాట్రిక్ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 310 పరుగులు చేసింది. రాహుల్ సింగ్(71 బంతుల్లో 14 ఫోర్లతో 79), అభిరత్ రెడ్డి(66 బంతుల్లో 6 ఫోర్లతో 54), నితేష్ రెడ్డి(25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం అస్సాం 49.3 ఓవర్లలో 6 వికెట్లకు 314 పరుగులు చేసి గెలుపొందింది. శివ్‌శంకర్ రాయ్(112) సెంచరీతో చెలరేగగా.. సౌరవ్ దిహింగియా(91), దెనిష్ దాస్(54) హాఫ్ సెంచరీలతో రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో చామ మిలింద్(3/68) మూడు వికెట్లు తీయగా.. వరుణ్ గౌడ్ ఒక వికెట్ పడగొట్టాడు. వరుసగా పరాజయాలతో పాయింట్స్ టేబుల్‌లో హైదరాబాద్ 7వ స్థానంలో నిలిచింది. బుధవారం జరిగే తదుపరి మ్యాచ్‌లో బరోడాతో హైదరాబాద్ తలపడనుంది. చివరి మూడు మ్యాచ్‌లను హైదరాబాద్ గెలిచినా టోర్నీలో ముందడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. గత మ్యాచ్‌లో గెలుపొందిన ఆంధ్ర.. మరో పరాజయాన్ని చవిచూసింది. ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్ర 49.2 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్(66) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. సౌరభ్ కుమార్(47) పర్వాలేదనిపించాడు. కెప్టెన్ నితీష్ కుమార్ రెడ్డి(6) తీవ్రంగా నిరాశపర్చాడు. అనంతరం ఒడిశా 43.4 ఓవర్లలో 4 వికెట్లకు 223 పరుగులు చేసి గెలుపొందింది. గోవింద్ పొద్దార్(89), ఓం టీ ముండే(91) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారయణ రాజు(2/49) రెండు వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ తీసాడు.



నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక




### నిర్మాతగా రీఎంట్రీ ఇస్తున్న బండ్ల గణేష్..
## కొత్త బ్యానర్ 'బీజీ బ్లాక్ బస్టర్స్'




టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మళ్లీ చలనచిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. కొంతకాలంగా సినిమాలకు, రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. తాజాగా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా 'బీజీ బ్లాక్ బస్టర్స్' పేరుతో నూతన నిర్మాణ సంస్థను స్థాపించి, దానికి సంబంధించిన లోగోను అధికారికంగా విడుదల చేశారు. ఇకపై ఈ బ్యానర్ ద్వారా వరుసగా భారీ చిత్రాలను నిర్మించనున్నట్లు బండ్ల గణేష్ స్పష్టం చేశారు.
గతంలో కమెడియన్‌గా కెరీర్ మొదలుపెట్టిన బండ్ల గణేష్.. పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ స్థాపించి నిర్మాతగా మారారు. రవితేజతో 'అంజనేయులు', పవన్ కల్యాణ్‌తో 'తీన్ మార్' వంటి చిత్రాలు చేసినప్పటికీ.. పవన్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'గబ్బర్ సింగ్' సినిమా ఆయన స్థాయిని మార్చేసింది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో 'బాద్‌షా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్ చరణ్‌తో 'గోవిందుడు అందరివాడేలే' వంటి భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించి అగ్ర నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వెళ్లిన బండ్ల గణేష్, అక్కడ కొన్నాళ్లు బిజీగా గడిపారు. అయితే, ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ, పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మళ్లీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేయాలనే కసితో ఆయన కొత్త బ్యానర్‌ను స్థాపించారు. అయితే, ఈ సంస్థలో నిర్మించబోయే తొలి చిత్రానికి సంబంధించిన హీరో, దర్శకుడు ఎవరనే వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. బండ్ల గణేష్ రీఎంట్రీతో టాలీవుడ్‌లో మరోసారి ఆసక్తి నెలకొంది. ఆయన గత చిత్రాల స్థాయిలో ఇప్పుడు కూడా బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తారో లేదో వేచి చూడాలి.

# రష్మిక-విజయ్ దేవరకొండ పెళ్లి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ మోస్ట్ ఇంట్రెస్టింగ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి గురించి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉంటాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ జంట పెళ్లికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. 2026 ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లోని ఓ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనుందని ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.
విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ జంటకు 2025 అక్టోబర్ 3నే హైదరాబాద్‌లో నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుకను నిర్వహించారు. ఉదయ్‌పూర్‌లో జరగబోయే పెళ్లి కూడా పూర్తిగా ప్రైవేట్ వ్యవహారంగా ఉండనుందని, ఆ తర్వాత హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారని సమాచారం. అయితే, విజయ్ కానీ, రష్మిక కానీ ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఇటీవల 'ది హాలీవుడ్ రిపోర్టర్'తో మాట్లాడిన రష్మిక.. తన పెళ్లి వార్తలపై స్పందిస్తూ, "నేను ఈ వార్తలను ఖండించను, అలాగని నిజమని చెప్పను. దీని గురించి మాట్లాడాల్సిన సమయం వచ్చినప్పుడు కచ్చితంగా మాట్లాడతాం" అని పరోక్షంగా సమాధానమిచ్చారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించిన ఈ జంట మధ్య మంచి అనుబంధం ఉంది. గత ఆగస్టులో న్యూయార్క్‌లో జరిగిన ఇండియా డే పరేడ్‌లో వీరిద్దరూ గ్రాండ్ మార్షల్స్‌గా పాల్గొన్నప్పుడు కూడా వీరి కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ చివరగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్'లో కనిపించగా, త్వరలో 'రౌడీ జనార్దన'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రష్మిక మందన్న ఇటీవల ఆయుష్మాన్ ఖురానాతో 'తమ్మ', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం ఆమె చేతిలో 'కాక్‌టెయిల్ 2', 'మైసా' వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్, రష్మిక మరోసారి జతకట్టే అవకాశం ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి.






## మృణాల్ కామెంట్స్.. తెలుగు ఆడియన్స్ హ్యాపీ..!

టాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుని ఇక్కడ క్రేజ్ తో నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకున్న భామలంతా కూడా తెలుగు సినిమాల వల్ల తమకు జరిగిన మేలు మర్చిపోతుంటారు. తనలో టాలెంట్ ఉంది కాబట్టే వాళ్లు ఛాన్స్ ఇచ్చారంటూ కొందరు కాస్త అతి చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ టాలీవుడ్ వల్ల తన కెరీర్ టర్న్ తీసుకుందని చెబుతూ తెలుగు పరిశ్రమ మీద తన ప్రేమను చూపించింది మృణాల్ ఠాకూర్. హిందీలో సీరియల్స్ చేసి ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో సీతారామం సినిమాతో.. ఐతే తెలుగులో సీతారామం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చింది. బాలీవుడ్ లో తనతో లవ్ స్టోరీస్ తీయలేదు తనని కేవలం గ్లామర్ గానే చూపించారని అప్పట్లో ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఠాకూర్ మరోసారి తెలుగు పరిశ్రమ మీద తన అభిమానాన్ని చెప్పింది. తెలుగు సినిమాల వల్లే తనకు గుర్తింపు వచ్చిందని వాటి వల్లే తన కెరీర్ మారిపోయిందని అంటుంది. బాలీవుడ్ మేకర్స్ ఏమైనా అనుకుంటారన్న డౌట్ లు ఏమి లేకుండా టాలీవుడ్ మీద మృణాల్ చూపిస్తున్న ఈ ప్రేమకు తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అవుతున్నారు ఎంతోమంది ముంబై భామలు తెలుగులో స్టార్ క్రేజ్ వచ్చినా కూడా తెలుగు సినిమాలను, టాలీవుడ్ ని చిన్నచూపు చూసిన సందర్భాలు ఉన్నాయి. వాళ్ల కెరీర్ లో హిట్ సినిమాలు తెలుగులో ఉన్నా కూడా వాటిని వదిలేసి మిగతా భాషల్లో యావరేజ్ సినిమాల గురించి డిస్కషన్స్ పెట్టే వాళ్లు ఉన్నారు. కానీ వాళ్లందరికీ షాక్ ఇస్తూ మృణాల్ తెలుగు పరిశ్రమ మీద చేస్తున్న కామెంట్స్ తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాయి. డెకాయిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా.. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న తో హిట్ అందుకున్న మృణాల్ నెక్స్ట్ వచ్చిన ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచింది. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ తో మార్చిలో రాబోతుంది అమ్మడు. ఈమధ్యనే రిలీజైన డెకాయిట్ టీజర్ చూస్తే కచ్చితంగా మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా ఉంది. డెకాయిట్ తర్వాత కూడా రీసెంట్ గానే రెండు స్టోరీస్ దాదాపు ఓకే అయినట్టు తెలుస్తుంది.

## సినీ నటుడు మోహన్ లాల్ కు మాతృవియోగం



మలయాళ లెజెండరీ నటుడు మోహన్ లాల్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన తల్లి శాంతకుమారి (90) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె, కొచ్చిలోని ఎలమక్కర ప్రాంతంలో ఉన్న మోహన్‌లాల్ నివాసంలో ఈరోజు తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శాంతకుమారి అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. శాంతకుమారి భర్త దివంగత విశ్వనాథన్ నాయర్ ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. కుటుంబాన్ని ఎంతో సాదాసీదాగా, విలువలతో పెంచిన తల్లిగా శాంతకుమారికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వెలుగులోకి రాకుండా, హడావుడికి దూరంగా జీవించిన ఆమె, తన మంచితనంతో, సరళమైన వ్యక్తిత్వంతో అందరి అభిమానాన్ని చూరగొన్నారని కుటుంబానికి దగ్గరగా ఉన్నవారు చెబుతున్నారు. మోహన్ లాల్ సినీ జీవితంలో శాంతకుమారి పాత్ర ఎంతో కీలకమైనది. ఆయన ఎన్నో సందర్భాల్లో తన విజయాలకు తల్లే ప్రధాన కారణమని, తన జీవితానికి ఆమెనే బలమైన పునాదిగా పేర్కొన్నారు. సినిమాల విషయంలో ఆమె ఎప్పుడూ తన కుమారుడికి అండగా నిలిచేవారని, ఆయన నటించిన చిత్రాలను ఎంతో ఆసక్తిగా వీక్షించేవారని తెలిసింది. తల్లి పట్ల మోహన్ లాల్‌కు ఉన్న మమకారం గురించి ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ఇటీవల ఢిల్లీలో ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న సందర్భంగా, ముందుగా తన తల్లి ఆశీర్వాదాలు తీసుకున్న మోహన్ లాల్ దృశ్యం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. శాంతకుమారి మృతి వార్త తెలిసిన వెంటనే సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

### 'ఏంటి బాసు సంగతి.. ఇరగదీద్దాం సంక్రాంతి'..
## మెగా విక్టరీ మాస్ సాంగ్ విడుదల..




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి అరుదైన కలయికతో తెరకెక్కిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన స్పెషల్ సాంగ్ 'మెగా విక్టరీ మాస్' అభిమానుల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ పాట లిరికల్ వీడియోలో చిరంజీవి, వెంకటేశ్ లు స్టైలిష్ పబ్ సెట్టింగ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ మాస్ స్టెప్స్‌తో అదరగొట్టారు. ఇద్దరూ కలిసి డాన్స్ చేస్తూ స్క్రీన్‌ను షేక్ చేయడం ఫ్యాన్స్‌కు అసలైన విజువల్ ట్రీట్‌గా మారింది. తొలిసారి ఈ మెగా%–%విక్టరీ కాంబినేషన్ ఇలా ఎనర్జిటిక్‌గా కనిపించడంతో సోషల్ మీడియాలో వీడియో ట్రెండింగ్‌లోకి వెళ్లిపోయింది. చిరంజీవి మాస్ ఆరా, వెంకటేశ్ స్టైల్ రెండూ కలిసి పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, 'మెగా విక్టరీ మాస్' పాటకు కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ మరింత హుషారును జోడించాయి. 'ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే పదాలు పండగ మూడ్‌ను పూర్తిగా క్యాప్చర్ చేశాయి. సంగీతం, లిరిక్స్, డ్యాన్స్ అన్నీ కలిసి ఈ పాటను ఫుల్ మాస్ ఫీస్ట్‌గా మార్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' ఒక పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈ చిత్రంలో చిరంజీవి హీరోగా నటిస్తుండగా, నయనతార హీరోయిన్‌గా కనిపించనున్నారు. విక్టరీ వెంకటేశ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుండటం మరో హైలైట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జనవరి 12న సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

## పవన్ కల్యాణ్, ప్రభాస్‌ల సేవా కార్యక్రమాలను వెల్లడించిన సుమ



తెలుగు సినిమా హీరోలు భారీ రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారంటూ సోషల్ మీడియాలో తరచూ విమర్శలు వినిపిస్తుంటాయి. కొందరు ట్రోలింగ్ కోసమే కామెంట్స్ చేస్తుంటారు. కానీ, అదే సమయంలో మన స్టార్స్ నిశ్శబ్దంగా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మాత్రం పెద్దగా ఎవరికీ తెలియదు. అలాంటి వెలుగులోకి రాని మంచి పనులు బయటపడినప్పుడు, ఈ ట్రోల్స్ ఎంత అర్థరహితమో అర్థమవుతుంది. తాజాగా, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఓ ఆసక్తికరమైన, హృదయాన్ని తాకే విషయాన్ని బయటపెట్టారు. ఖమ్మం జిల్లాలో నిర్మించిన ఓ వృద్ధాశ్రమానికి పవన్ కల్యాణ్, ప్రభాస్‌లు ఎంతో కీలకమైన సహాయం అందించారని సుమ వెల్లడించారు. ఆ వృద్ధాశ్రమం నిర్మాణంలో వీరిద్దరితో పాటు మరికొందరు దాతలు కూడా భాగస్వాములయ్యారని తెలిపారు. ముఖ్యంగా ప్రభాస్ విషయంలో సుమ చెప్పిన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.
సుమ వెల్లడించిన వివరాల ప్రకారం... ప్రభాస్ కేవలం వృద్ధాశ్రమం నిర్మాణానికి సహాయం చేయడమే కాకుండా, అక్కడ నివసిస్తున్న వృద్ధుల ఆరోగ్యం, ఆహారం, అవసరాల కోసం ప్రతి నెలా తనవంతు ఆర్థిక సాయం చేస్తుంటారు. ఎలాంటి ప్రచారం లేకుండా, ఎవరికీ తెలియకుండా చేసే ఈ సేవలే ప్రభాస్ నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని సుమ పేర్కొన్నారు. ఈ విషయం ఇంతకాలం బయటకు రాకపోయినా, ఇప్పుడు వెలుగులోకి రావడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com